



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త






epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 299 పేజీలు: 10+4 వెల: 6.50






ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభూతి సరికొత్తగా ఇప్పుడు మన గుడివాడ లో
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR
SHOPPING MALL
The joy of life
నెహ్రూ చౌక్ సెంటర్
గుడివాడ
FOLLOW US ON /cmrshoppingmallindia /cmrshoppingmall
శారీస్
₹149 ₹179 ₹199 ₹229 ₹249 ₹279 ₹279 ₹299 ₹299 ₹333
₹333 ₹349 ₹399 ₹444 ₹449 ₹499 ₹499 ₹499 ₹555 ₹599
₹699 ₹799 ₹799 ₹899 ₹899 ₹999 ₹999 ₹999 ₹999 ₹1099
₹1199 ₹1199 ₹1299 ₹1499 ₹1799 ₹1999 ₹2199 ₹2399 ₹2699 ₹2999
ఉమెన్స్ వేర్
₹99 ₹99 ₹99 ₹99 ₹149 ₹199 ₹199 ₹199 ₹249 ₹299
₹299 ₹499 ₹499 ₹599 ₹599 ₹699 ₹799 ₹899 ₹999 ₹999
*CONDITIONS APPLY
కిడ్స్ వేర్
₹249 ₹249 ₹249 ₹249 ₹349 ₹349 ₹349 ₹399 ₹399 ₹449
₹449 ₹499 ₹499 ₹799 ₹799 ₹799 ₹799 ₹999 ₹1299 ₹1399
మెన్స్ వేర్
₹249 ₹299 ₹399 ₹499 ₹599
₹999 ₹1199 ₹1299 ₹1399 ₹1499
ARROW
U.S. POLO ASSN.
GET ₹1000 OFF On purchase of 7999*
GET ₹2000 OFF On purchase of 12999*
parx
GET ₹1000 OFF On purchase of 6999*
GET ₹2000 OFF On purchase of 12999*
KILLER this is us
GET A BACKPACK AT ₹99*
ON SHOPPING OF ₹5999*
COOL COLORS
OXEMBERG
OTTO
WHITE HOUSE
TWILLS
UPTO 40% OFF*
బెడ్ షీట్స్
1+1 ₹299
1+1 ₹399
1+1 ₹599
1+1 ₹666
1+1 A/C బ్లాంకెట్ ₹699
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా

సమాహారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
27-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 299 పేజీలు: 10+4 వెల: 6.50

బంగ్లాలో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు 5లో
ఉక్రయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిన రష్యా



మంగళవారం న్యూఢిల్లీలో పాతపార్లమెంటు భవనంలో జరిగిన రాజ్యాంగ వేడుకలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ తదితరులు

# అమరావతికి మరో భారీ రుణం



## రాజధాని అభివృద్ధికి హడ్కో 11,000కోట్లు, కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్‌నుంచి రూ.5వేల కోట్లు
## ప్రపంచబ్యాంక్, ఎడిబి ఇచ్చే రుణంలో 25 శాతం వచ్చే నెల అందుబాటులోకి
## పనుల్లో నాణ్యత లోపిస్తే గుత్తేదారులు బ్లాక్ లిస్ట్‌లోకి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి త్వరలోనే మరో 16,000 కోట్ల రుణం రాబోతోందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో పలు అంశాలపై సమీక్షలు, చర్చలు జరిగాయి. తదనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హడ్కో, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంకులు కన్సార్షియంగా ఏర్పడి, ఈ రుణం ఇవ్వనున్నాయని వివరించారు. ఇందులో హడ్కో 11 వేల కోట్లు, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు రూ.5 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయి. వాటితో సంప్రదింపుల ప్రక్రియ మరో 15నుంచి 20 రోజుల్లోనే కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. రుణం మంజూరుకు సంబంధించిన అంశాలపై హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులతో సంప్రదింపులు జరిపేందుకు సీఆర్‌డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్‌కు ప్రభుత్వం పూర్తి అధికారాలిచ్చింది. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకులిచ్చే రుణం రాష్ట్ర రుణ పరిమితి పరిధిలోకి రాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలసి రాజధానికి 15 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు ఇప్పటికే అంతా సిద్ధమైంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, సీఆర్‌డీఏల మధ్య ఇటీవలే ఢిల్లీలో ఒప్పందం ఖరారైంది. వచ్చే నెల 17 జరిగే ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో ఒప్పందానికి తుది ఆమోదం లభించనుంది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇచ్చే రుణంలో 25శాతం వచ్చే నెలాఖరులోగా సీఆర్‌డీఏకి అందనున్నాయి. హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుల నుంచి కూడా నిధులు వస్తే రాజధాని పనులు పరుగులు పెడతాయి.

**పనుల్లో నాణ్యత లేకపోతే గుత్తేదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి సీఎం చంద్రబాబు ఆదేశం:** రాజధానిలో ఐకానిక్ భవనాలుగా నిర్మించనున్న హైకోర్టు, శాసనసభతో పాటు, సచివాలయం, విభాగాధిపతుల కార్యా లయ టవర్లకు డిజైన్ల రూపకల్పన బాధ్యతను లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ సంస్థ నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్‌నర్స్ కే తిరిగి అప్పగించేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. 201419 మధ్య రాజధానిలో పరిపాలనా నగర ప్రణాళికతో పాటు, హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్‌ఒడీ కార్యాలయ టవర్ల ఆకృతులను నార్మన్ ఫోస్టర్ సంస్థే రూపొందించింది. జగన్ ప్రభుత్వం రాజధాని పనుల్ని నిలిపివేయడం ద్వారా, నార్మన్ ఫోస్టర్ సంస్థను అర్థంతరంగా పంపించేసిందిజ. ఆ భవనాల ఆకృతులకు సంబంధించి ఇంకా పూర్తి చేయాల్సిన పని, ఇంటీరియర్ డిజైన్ల రూపకల్పనతోపాటు, మొత్తం భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ బాధ్యతను కూడా అప్పగించేందుకు సీఆర్‌డీఏ ఇటీవల టెండర్లు పిలిచింది. నార్మన్ ఫోస్టర్ సంస్థ ఎల్1గా >>7

# స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

## రాజ్యాంగం ఆమోదంపొంది 75యేళ్లు గడిచిన సందర్భంగా ప్రత్యేకవేడుక
## పాతపార్లమెంటు సెంట్రల్‌హాలులో జరిగిన సభలో రాష్ట్రపతి ముర్ము
## హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని మోడీ, ఎంపిలు
## సమావేశంలో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం, స్మారక తపాలా బిళ్ల విడుదల

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశ రాజ్యాంగం ఆమోదం పొంది 75యేళ్లు పూర్తయిన సందర్భంగా పాత పార్లమెంట్‌ప్రాంగణంలోని సెంట్రల్‌హాలులో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, ప్రధానిమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సహా ఉభయసభల సభ్యులంతా పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ సమాజానికి రాజ్యాంగం మూలస్తంభం వంటిదని అన్నారు. దేశప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. 75యేళ్ల క్రితం ఇదేరోజున రాజ్యాంగం ఆమోదం పొందింది. ఇది మన పవిత్ర గ్రంథం. ప్రజాస్వామ్య గణతంత్ర సూత్రాల ఆధారంగా రాజ్యాంగరూపకల్పన జరిగింది. రాజ్యాంగానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మార్గనిర్దేశం చేసారు. ప్రగతిశీల సూత్రాల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములను స్మరించుకోవాలి. మన రాజ్యాంగం సజీవ, ప్రగతి శీలపత్రం. దీన్ని ఆధారంగాచేసుకుని సామాజికన్యాయం సమ్మిళిత అభివృద్ధి లక్ష్యాలను >>7

# పర్యాటక వర్సిటీ ఇవ్వండి

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక అభివృద్ధికి కేంద్ర సహకారం అత్యవసరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ పర్యటక విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. సాద్ స్కీమ్ ద్వారా అరసవల్లి, మంగళగిరి క్షేత్రాలు అభివృద్ధికి సహకరించాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం షెకావత్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోకలిసి రాష్ట్ర పర్యటక ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. మకుటాయమానంగా నిలిచే పర్యటక ప్రాజెక్టులకు కేంద్రం తగిన విధంగా సహకరించి, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు విజ్ఞప్తి చేశారు రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన పర్యటక రంగ ప్రాజెక్టుల గురించి చర్చించారు. కేంద్ర పథకాల సహాయంతో రాష్ట్ర పర్యటక రంగ అభివృద్ధికి సంబంధించి అంశాలను కేంద్ర మంత్రి ఎదుట ఉంచారు. ఈ సందర్భంగా షెకావత్ పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి సంబంధించిన వివిధ రకాల పర్యటక ప్రాజెక్టులు, సర్క్యూట్‌ల గురించి వివరించారు. వాటికి సంబంధించిన నిధుల విడుదల, భవిష్యత్తులో సహకారంపై కూలంకషంగా చర్చించారు. షెకావత్ సానుకూలంగా స్పందించారు. కేంద్రం నుంచి తగిన మద్దతు, ప్రోత్సాహం, సహకారం ఎల్లపుడూ ఉంటుందని పవన్ కళ్యాణ్‌కు హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి షెకావత్‌తో చర్చించిన వివిధ ప్రాజెక్టులు గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు ప్రత్యేక నిధులు. అక్టోబరులో కేంద్ర పర్యటకశాఖ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్విస్టిమెంట్ (సాస్కి) ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్ లకు రూ.250 కోట్లను వెంటనే విడుదల చేయగలరు. ఈ నిధుల ద్వారా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాట కులను ఆకర్షించే ఏర్పాట్లు వెనువెంటనే ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యటకులను ఆకర్షించవచ్చు. ప్రస్తుతం పర్యటకం మీద దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆసక్తి పెరిగిన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటక ప్రాంతాలను అభివృద్ధి ఎంతైనా అవసరం. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రొగ్రాం కింద రాష్ట్రం నుంచి 4 ప్రాజెక్టులను ప్రతిపాదించగా దానిలో మూడు ప్రాజెక్టులకు కేంద్రం మంజూరు చేసింది. **స్వదేశ్ దర్శన్ 2.0 ద్వారా ఈ మూడు ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని వివరించారు. రకు - లంబసింగి :** ఈ ప్రాజెక్టును ఎకో టూరిజం, అడ్వెంచర్ కేటగిరిలోకి వచ్చే పర్యటకప్రాజెక్ట్. ప్రకృతి సోయగాల >>7



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి షెకావత్‌ను కలిసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరిన డి.సిఎం పవన్**

**రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో కీలక ప్రాజెక్టులు**

# 3 రాజ్యసభ సీట్లకు ఉప ఎన్నికల షెడ్యూలు

## డిసెంబరు 20న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న 3 రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్నికలకు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుదిగడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహారణకు డిసెంబర్ 13 తుదిగడువుగా తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదేరోజు ఓట్లను లెక్కిస్తారు. వైకాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎన్నికైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాతో ఆ స్థానాలు ఖాళీఅయ్యాయి. ఇక మొత్తం 4రాష్ట్రాల్లోని 6ఖాళీలకు ఉపఎన్నిక నిర్వహణకు ఇసి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో రాజ్యసభ ఉపఎన్నికలు జరగనున్నాయి. రాజ్యసభ ఉపఎన్ని కల కు డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు డిసెంబర్ 10వ తేదీ తుది గడువుగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించింది.

# రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్‌టైల్‌పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్‌టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నూతన టెక్స్‌టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీనిద్వారా 2 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించారు. కొత్తపాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించవచ్చని సిఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర >>7




## మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై
# పోక్సో కేసు

**యర్రావారిపాలెం,నవంబరు 26, ప్రభాతవార్త:** యర్రావారిపాలెం మండలం యల్లమంద పంచాయతీలో ఇటీవల ఓ బాలికపై అత్యాచారయత్నం జరిగిందని దుష్ప్రచారం చేశారని బాలిక భవిష్యత్‌ను దెబ్బతీసేలా, తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని బాలిక తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై యర్రావారిపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాస్కర్ రెడ్డిపై పోక్సో, అట్రాసిటి చట్టాల కింద యర్రావారిపాలెం పోలీసులు 352, 351/2, 196, 61/2, 353 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబం దళిత కుటుంబం కావడంతో ఈ సెక్షన్లు నమోదు చేయాల్సి వచ్చింది. ఈ నెల 4న తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలానికి చెందిన బాలిక సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వెళుతుండగా దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ఆ వెంటనే బాలికను ఆస్పత్రికి తరలించగా ఇంతలో బాలికపై అత్యాచారం జరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది వెంటనే రంగంలోకి దిగిన తిరుపతి జిల్లాఎస్పీ సుబ్బారాయుడు బాలికను పరామర్శించి ఈ ఘటనపై ఆరా తీశారు. అయితే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి >>7

# రాజ్యాంగమే ప్రజలకు రక్ష

## అక్రమార్కులకు ఓటుతో ప్రజలు జవాబిస్తారు
## సమానత్వం వైపు దేశం అడుగులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో విశిష్ట వ్యక్తులు రూపకల్పన చేసిన రాజ్యాంగం దేశ ప్రజల హక్కుల్ని కాపాడుతోందని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం, విశ్వాసం, ధర్మం, భావప్రకటన స్వేచ్ఛను అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వం కల్పించాలని చెబుతోందని చెప్పారు. ఎంత మంచి రాజ్యాంగం ఉన్నా అమలు చేస్తున్నవారు మంచివారు కాకపోతే చెడుగా మారుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని పేర్కొన్నారు. ఓటు ద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోగలుగుతున్నాం. ఎవరైనా రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తే ఓటుతో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని, మన రాజ్యాంగం ఎంతో ధృడమైనదని.. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునర్జీవం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారతదేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గం తోనే సాధ్యమవుతోందని చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉందన్నారు. భారత రాజ్యంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో >>7



మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళిని అర్పిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు, అధికారులు తదితరులు

## కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో
# ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, అంగన్వాడీ, వ్యవసాయ >>7

## రఘురామరాజు టార్చర్ కేసు
# సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు



**ఒంగోలు, ప్రభాతవార్త :** డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌ను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. విజయపాల్ రిమాండ్ రిపోర్టును పోలీసులు సిద్ధం చేస్తున్నారు. గుంటూరుకు విజయపాల్‌ను పోలీసులు తరలించనున్నారు. సోమవారం సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. బెయిల్ రాకపోవడంతో ప్రకాశం ఎస్పీ ఎదుట విచారణకు విజయపాల్ మంగళవారం హాజరయ్యారు. విచారణ తరువాత విజయపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రశ్నించారు. రఘురామరాజును గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఆయన మంగళవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 13న కూడా విజయపాల్‌ను ఒంగోలులో విచారణ జరిపారు. 50 ప్రశ్నలకు ఆయన ముక్తసరిగా సమాధానాలు ఇచ్చారు. ఏమి తెలియదు గుర్తు లేదు, మర్చిపోయా అంటూ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మరొక సారి నోటీసులు జారీ చేసి విచారించారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామకృష్ణ మ రాజు కస్టోడియల్ ట్రాచర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. తనపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసిన నేపధ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును ఆయన ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయపాల్ తరుపున న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వానదలు విన్న అనంతరం జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ప్రసన్న బివర్లే ధర్మాసనం విజయపాల్ ఫిటిషన్‌ను కొట్టివేసింది. అసలు కస్టోడియల్ ట్రాచర్ జరగలేదని, అరెస్టు వ్యవహారంలో విజయపాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరుపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తరువాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీం కోర్టు ధర్మాసనానికి అభిషేక్ సింఘ్వీ తెలిపారు. ఇప్పటి వరకు రఘురామకృష్ణమరాజును ట్రాచర్ చేసినట్లు నిరూపించలేదని తెలిపారు. కృష్ణమరాజును అరెస్టు చేసి సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చి అతనిని ఆర్మీ ఆసుపత్రికి పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరుపు న్యాయవాది సిద్ధార్థలూథ్ర వివరించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ >>7

వార్త

చాలా మంది తమ అంతరాత్మలోకి వచ్చే గొప్ప ఆలోచనల్ని నిర్లక్ష్యం చేస్తారు. కాని అవే ఆలోచనలు ఎదుటి వారిలో చూసి, అంతగొప్ప ఆలోచన వచ్చినందుకు ఆశ్చర్యపోతారు.

న-సోమర్‌సెట్‌మామ్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలంచేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు దేశంలో అంతకంతకు విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా నగరాల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. వాయుకాలుష్యంతోపాటు, నీటి కాలుష్యం నగరాల ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకు గ్రామాల నుండి నగరాలకు వచ్చేవారి సంఖ్య ఎక్కువ కావడంతో సమస్య పెరుగుతున్నది. మురికివాడల నిర్మూలనకు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క ఎక్కడికక్కడ ప్రణాళిక, పద్ధతి లేకుండా కొత్తకొత్తవి పుట్టుకువస్తున్నాయి. ఈకారణంగానే నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముఖ్యంగా వాయుకాలుష్యం చలికాలంలో విజృంభిస్తున్నది చెప్పొచ్చు. దీపావళి సందర్భంగా కాలుస్తున్న టపాకాయలు ఇతర పేలుళ్లు వాయుకాలుష్యానికి తోడై నగర ప్రజల జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రధానంగా ఈ యేడాది దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలను మోగిస్తున్నది. పరిస్థితి అదుపు తప్పుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. నేతల అసమర్థత, సమన్వయలోపం లాంటి ఎన్నో కారణాలతో కాలుష్యభూతం ఈ యేడాది కూడా ఢిల్లీలో ప్రమాదకరస్థాయికి మించిపోయింది. వాయు నాణ్యత సూచీలో ఇది 422కు మించిపోయినట్లు సూచిస్తున్నది. గత వారం, పది రోజులుగా ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రరూపం దాల్చడంతో నగరవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చివరకు ఊపిరిపీల్చుకోవడమే కష్టతరంగా మారుతుంది. పరిస్థితి విషమిస్తుండడంతో తాత్కాలిక చర్యలవైపు కేంద్ర, రాష్ట్ర పెద్దలు అడుగులు వేస్తున్నారు. విద్యాసంస్థలను మూసివేశారు.ఆన్‌లైన్ తరగతులకు అనుమతులు ఇచ్చారు. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. జనజీవనంపై కూడా ఈ కాలుష్యం తీవ్రప్రభావం చూపుతున్నది. ఇది ఈ యేడాది మాత్రమే కాదు గత పది,పన్నెండేళ్లుగా పెరుగుతూనే వస్తున్నది. పాలక పెద్దలు తాత్కాలికమైన చర్యలతో సరిపెట్టుకుంటున్నారే తప్ప మూలాల్లోకి వెళ్లి ఈ వాయుకాలుష్యానికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరగడంలేదనే చెప్పొచ్చు. ఈ యేడాది ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఇరవై ఒక్క అంశాలతో కాలుష్య కట్టడికి చర్యలు చేపట్టింది. కాలుష్యం తీవ్రంగా ఉండే ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం, ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసే అవకాశం కల్పించడం లాంటి చర్యలు చేపట్టారు. వాస్తవంగా 2021 సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. ఆ ఆర్డినెన్స్ ప్రకారం వాయు కాలుష్యం నియంత్రణకు కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఆ తర్వాత దీనిపై సమగ్రమైన చట్టమే చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరలేదు.వివిధ అధ్యయనాల ప్రకారం సగం శాతం కాలుష్యం ఢిల్లీ నగరంలోనే పుడుతున్నది. మిగిలినది మాత్రం బయట ప్రాంతాల నుంచి వస్తున్నది. పరిసర రాష్ట్రాల్లో పంటల వ్యర్థాలను తగలబెట్టడం వల్ల కాలుష్యం ఢిల్లీ నగరాన్ని చుట్టుముడుతున్నది.ఢిల్లీ ఒక్కటే కాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాల్లో వాయు నాణ్యత యేడాది యేడాదికిక్షీణిస్తున్నది. ప్రపంచ వాయునాణ్యత ప్రకారం కాలుష్యం అధికంగా ఉండే నగరాల్లో అరవైమూడు నగరాలు భారత్‌లోనే ఉన్నాయి. ఈ వాయుకాలుష్యంతో ప్రధానంగా ఊపిరితిత్తుల వ్యాధులు, గుండెపోటు,కేన్సర్ లాంటి వ్యాధులు కూడా పెచ్చరిల్లుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో కొన్ని నగరాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంటూ మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. వాయు కాలుష్య కేంద్రంగా హైదరాబాద్ నగరం కూడా చేరుకుంటున్నది. వాయుకాలుష్యంతో పాటు నిర్మాణ రంగం వల్ల వచ్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ఇక పారిశ్రామిక వ్యర్థాలు కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒక నాడు తాగునీరు అందించిన అనేక చిన్ననీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయి కాలుష్య కాసారాలుగా మారి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. భారత్‌లోని వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా నాలుగైదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యలు, తద్వారా ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తున్నాయని ఆ నివేదికలో వెల్లడయింది. ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి నియంత్రించే మార్గంలో అడుగులు వేస్తున్నాయి. అందులో భాగంగానే బొగ్గు ఆధారిత విద్యుత్ కార్మాగారాల నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా మన పాలకులు కళ్లు తెరవాలి. సమస్య తీవ్రతను గుర్తించి తాత్కాలిక చర్యలతో చేతులు దులుపుకోకుండా నివారణకు ఆచరణ యోగ్యమైన విధానాలతో నిర్దిష్టమైన ప్రణాళికతో అడుగులు వేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దానికంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.



సెనెకా

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించ గల ఏకార్యాన్నీ సాధించలేరు.



మెకాలే

# ప్రజావాక్కు



## తీగల కింద చెట్లు నాటొద్దు

పచ్చదనం కోసం రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్లవెంబడి విద్యుత్తులైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలు నాటేస్తున్నారు. అవి పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డు వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరుపోసి,జంతువుల నుండి కాపాడేందుకు ఫెన్సింగ్ వేసి వాటిని చెట్లుగా మార్చడం చాలా వ్యయ ప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకుఅంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలు నరుకుతున్నారు. తద్వారా ప్రయాణికులకు నీడ, మంచి గాలి దూరమవుతున్నాయి. విద్యుత్తు తీగల కింద మొక్కలు నాటకుండా చూడాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## పెరుగుతున్న దొంగతనాలు

ఇటీవల తెలంగాణ ఒక జిల్లాలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలను దొంగలించడం లేదా ధ్వంసం చేయడం సంఘటన వాటిని పూజించే వారికే కాదు ఏ వ్యక్తి అయినా స్పందించే విషయం.దొంగలు నగల కోసం చేస్తారు. మరిబుద్ధిగల మానవుడికి ఇప్పటి లోకంలో అశాంతి, నాశనం చాలదా? ఇంకా బలప్రదర్శన ద్వారా ఏమి సాధిస్తారు.ఐకమత్యం లేక ఇప్పటికీ సమాజంలో దుర్భర పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి. రాబోయే రోజుల్ని విషాదంగా మార్చి, పొందేదేమిటి? సామరస్య విధానమేపరిష్కారం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా 2017లో 8792 పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీఅయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాతమరో నోటిఫికేషన్ 5089పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు.కొత్తప్రభుత్వం ఏర్పాటుతర్వాత అభ్యర్థులు ఒత్తిడి చేయగానే ఎన్నికల హామీ మేరకు పాతనోటిఫికేషన్ రద్దు చేసి 11062టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. అందులో దాదాపు 600 పోస్టు ఇంకా భర్తీ కాలేదు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టు మిగిలినాయి వాటి స్థానంలో తర్వాత మెరిట్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## నీతి నియమాలు పాటించాలి

దశాబ్దాలపాటు కాపురంచేసి పిల్లలనుకని తరువాత మనస్సులు కలవట్లేదని విడాకుల ద్వారా విడిపోదామని నిర్ణయించుకోవడం మన భారతదేశంలోకూడా జరుగుతూండడం కొత్త కాకపోయినా బాధనుకలుగజేస్తోంది.వివాహమైన నెలరోజులకే విడిపోయిన జంటలను చూస్తున్నాము. ఈ మధ్య ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఎ.ఆర్. రహమాన్ దంపతులు ముప్పది ఏళ్ల కాపురం చేసి ముగ్గురు పిల్లలను కని విడాకులు తీసుకుంటున్నారు.పిల్లలు ఏమైపోవాలి? ఎవరిదగ్గరుండాలి? తల్లిదండ్రుల ఆలనా పాలనవారికి దక్కుతుందా? ఇక్కడ మతం కాదు ముఖ్యం.ఆదర్శం, ధర్మం,నీతి నియమాలు పాటించాలి. భార్యాభర్తలు ఒకరిని మరొకరు అర్థం చేసుకునిసర్దు కుపోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వాహనాల వేగం ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూ వారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటేఎక్కువ మంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని ఎంతగానో ప్రచారం కల్పించి, జరిమానాలు విధిస్తున్నా కొందరు అస్సలు లెక్కచేయడంలేదు.అంతేకాదు రాంగ్ రూట్లో వెళుతూ ఇతర వాహనదారులని ఇబ్బంది పెడుతున్నారు. ప్రమాదాలకు కారకులవుతున్నారు. అతివేగంతో ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా వారుమేల్కొని ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడపాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## విధాన నిర్ణయం ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, పీజీటీ,టీజీటీ టీచర్లు విద్యా సేవలను అందిస్తున్నారు. ఈ మోడల్ స్కూల్స్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతోఏర్పాటు చేయబడిన ప్రత్యేకమైన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే నడపబడుతున్నాయి. సిబ్బంది మాత్రం పలుసర్వీస్ అంశాల్లో సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది తమ రిటైర్మెంట్ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలి.

-బి సురేష్, ఆంధ్రప్రదేశ్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కేంద్రప్రభుత్వం 'సెకి'లను నిలదీయాలి!

**అదాని ముడు పులు చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు అనధికారికంగా జరగడం వల్లనే అదానీ, జగన్లు ఇప్పుడు కుంభ కోణంతో మాకేమి సంబంధం లేదని అంటున్నారు. అయితే అదానిపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్, ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్టను ఉల్లంఘించినట్టు తగిన ఆధారాలతో దర్యాప్తు సంస్థ కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఇదేసమయంలో కోర్టుకు సమర్పించిన నివేదికలో అదాని నాటిముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన విషయం ప్రస్తావించింది. ముడుపులను రాష్ట్రాలవారీగా ఏ రాష్ట్రానికి ఎంత మొత్తంలో లంచం ఇచ్చింది అనే వివరాలను అదాని సోదరుని కుమారుడు సాగర్ అదాని సెల్‌ఫోన్లో వున్నాయని, ఆ ఫోన్ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొన్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ స్థితిలో నేరస్థులు తప్పించుకొనే అవకాశాలు తక్కువ అని చెప్పవచ్చు.**



అన్నవరపు బ్రహ్మయ్య

భారతదేశం పరువును అదానీ ప్రపంచ విపణిలో పెట్టారు. వేలకోట్ల రూపాయల విద్యుత్ కుంభకోణం పూర్వాపరాలు తెలియాలంటే కేంద్ర ప్రభుత్వ సంస్థ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి) నిలదీయాల్సిన అవసరం వుంది. ఎందుకంటే అదానీ వేసిన నిర్వాకంమొత్తం సిడీని అడ్డుపెట్టుకొని చేసిందే. ప్రస్తుతం భారతదేశంలో 2023-24, మార్చినాటికి 4420 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా,ఇందులో 43శాతం సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విధానాల ద్వారా ఉత్పత్తి అవుతోంది. భవిష్యత్తు సంవత్సరాల రీత్యా ఈ మొత్తాన్ని 43 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.ఈ లక్ష్యసాధనలో భాగంగా కంపెనీస్ యాక్ట్1956, సెక్షన్ 25నకు లోబడి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే సంస్థను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిజానికి రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు/ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి వారి అవసరం మేరకు మాత్రమే విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాల్సి వుంది. సెకి కేంద్రప్రభుత్వ సంస్థ కావడం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అదాని అత్యంత సన్నిహితులు కావడం వల్ల సెకి అధికారులు ఎవరితో సంప్రదించకుండానే దేశవ్యాప్తంగా 12 గిగా వాట్ల(1 గిగావాట్ 1000 మెగావాట్, అదేవిధంగా ఒక మెగావాట్ = 10,00,000 విద్యుత్ వాట్స్) విద్యుత్ సంప్రదాయేతర విద్యుత్ కావాలంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ అనే సంస్థ నుంచి 8గిగావాట్ల విద్యుత్, అమెరికాకు చెందిన అజూర్ పవర్ గ్లోబల్ అనే సంస్థనుంచి 4 గిగావాట్ల విద్యుత్తు యూనిట్ రూ.2.54పైసల వంతున 25 సంవత్సరాలపాటు కొనుగోలు చేసే విధంగా పిపిఎ (పవర్ పర్చేజ్ అగ్రిమెంట్)లు కూడా చేసుకొంది. భారత ప్రభుత్వ సంస్థ సెకి నుంచి తనకు లభించిన కంట్రాక్టును చూపించి అదానీ సంస్థ అమెరికాలో ఇన్వెస్టర్ల నుంచి 2 బిలియన్ డాలర్ల మేరకు నిధులు సేకరించింది. ప్రస్తుత విద్యుత్ మార్కెట్లో అదానీ సంస్థ చెప్పిన ధరకంటే చౌకగా యూనిట్ 199 పైసలకే లభిస్తున్న నేపథ్యంలో అదానీ సంస్థ నుంచి విద్యుత్ కొనుగోలుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదు. దాంతో గౌతమ్ అదానీ రంగంలోకి దిగి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపడం ప్రారంభించారు. ఆ సంప్రదింపులలో భాగంగానే ఆయా రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు, సంబంధిత అధికారులకు 2021-24 సంవత్సరాల మధ్యకాలంలో 2,029కోట్ల రూపాయల లంచాలను అందించారు. దాంతో యూనిట్ రూ.2.54 పైసలకు కొనుగోలు చేసేవిధంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలు ముందుకు వచ్చాయి. ఒక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అదానీ సంస్థ నుంచి 1750 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ముందురాగా, మిగిలిన మూడు రాష్ట్రాలు కలిపి 680 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చాయి. ఈ సందర్భంగానే అదాని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 1750 కోట్ల రూపాయలు చెల్లించినట్లు అమెరికాలోని దర్యాప్తు సంస్థ ఆ దేశ న్యాయస్థానానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. అమెరికా దర్యాప్తు 1750కోట్ల రూపాయలను నేరుగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఇచ్చినట్లు నివేదికలో పేర్కొనలేదు. కానీ, విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి ముందు అదానీ జగన్మోహన్‌రెడ్డిని కలిసినట్టు మాత్రం ప్రస్తావించింది. సహజంగా విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలంటే ముందుగా విద్యుత్ పంపిణీ సంస్థ నుంచి ప్రతిపాదనలు సిద్ధంచేసి సంబంధిత మంత్రికి పంపాలి. ఆ మంత్రి నుంచి ముఖ్యమంత్రి పేషీకి, ఆ తర్వాత ఆ ప్రతిపాదనలను కేబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదించాలి. ఇందుకుగాను మొత్తంగా కనీసం 21 రోజులు పడుతుంది. కానీ అదానీ స్వయంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలసిన 48 గంటల వ్యవధిలోనే విద్యుత్ కొనుగోలుకు ఆమోదం లభించింది. అంతేకాకుండా రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలవడానికి ముందే అంటే జనవరి 2024లో, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ స్విట్జర్లాండ్లోని దావోస్లో జగన్‌తో సమావేశమయ్యారని వార్తలు వచ్చాయి. మరో విశేషమేమిటంటే సెకితో సమావేశానికి నాటి ముఖ్యమంత్రి జగన్ తనను ఆహ్వానించలేదని ఆనాటి విద్యుత్‌శాఖమాత్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో లంచానికి సంబంధించిన వేళ్లన్నీ జగన్ వైపు చూపిస్తున్నాయి.

అదానితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ముందే రాష్ట్రంలో యూనిట్ రూ.2.54 పైసల కంటే తక్కువ రేటుకి 6600 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ప్రైవేటు సంస్థతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందాన్ని రద్దుచేసి అదానీ సంస్థతోఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల 1.10లక్షల కోట్ల రూపాయల అదనపు భారం ప్రజలపైపడింది. అధిక ధరలకు కొనుగోలు చేయడం వల్ల 2021-24 సంవత్సరాల మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలనుంచి ట్రూఅప్ ఛార్జీల పేరిట 42 వేల కోట్ల రూపాయలు, ట్రాన్స్ మిషన్ ఛార్జీల పేరిట 30,660 కోట్ల రూపాయలు ప్రజల నుంచి అన్యాయంగా వసూలు చేసింది. ట్రూప్ ఛార్జీలు నేటికి కొనసాగుతూనే వున్నాయి. నిజానికి రాష్ట్రప్రభుత్వం అదాని సంస్థకు యూనిట్కు రూ.2.49 పైసల వంతున చెల్లించడానికి ఒప్పందం కుదుర్చుకొనే సమయంలో గుజరాత్‌కు చెందిన ఒక ప్రైవేటు సంస్థ యూనిట్కు 1.99 పైసలకు అమ్ముతోంది. అయినా జగన్ ప్రభుత్వం మాత్రం రూ.2,49పైసల వంతున చెల్లించడానికి ఒప్పందం చేసుకోవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాకుండా అదాని సంస్థ నుంచి విద్యుత్ కొనుగోలుకు దేశంలోని మెజారిటీ రాష్ట్రాలు అంగీకరించలేదు. కానీ జగన్ ప్రభుత్వం అంగీకారం తెలుపడంతో పాటు గంటల వ్యవధిలో మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. ఈ మొత్తం కుంభకోణానికి సెకి రాష్ట్ర ప్రభుత్వాలతో ముందుగా సంప్రదించకుండా విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవడం, పిపిఎలు కుదుర్చుకోవడమే కారణమనిచెప్పవచ్చు. ప్రధాన మంత్రితో తనకు స్నేహాన్ని పురస్కరించుకొనిఅదాని సెకిని తన సొంత జేబుసంస్థగా మార్చుకొన్నారనిచెప్పవచ్చు. అందువల్ల ఈ కుంభకోణం విషయంలో సెకిని,కేంద్ర ప్రభుత్వాన్నికూడా నిలదీయాల్సిన అవసరంవుంది.అదాని ముడుపులు చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు అనధికారికంగా జరగడం వల్లనే అదానీ, జగన్లు ఇప్పుడు కుంభకోణంతో మాకేమి సంబంధం లేదని అంటున్నారు. అయితే అదానిపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్, ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్టను ఉల్లంఘించినట్టు తగిన ఆధారాలతో దర్యాప్తు సంస్థ కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. ఇదేసమయంలో కోర్టుకు సమర్పించిన నివేదికలో అదాని నాటిముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన విషయం ప్రస్తావించింది. ముడుపులను రాష్ట్రాలవారీగా ఏ రాష్ట్రానికి ఎంత మొత్తంలో లంచం ఇచ్చింది అనే వివరాలను అదాని సోదరుని కుమారుడు సాగర్ అదాని సెల్‌ఫోన్లో వున్నాయని, ఆ ఫోన్ను అమెరికా దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొన్నట్టుగా వార్తలు వచ్చాయి. ఈ స్థితిలో నేరస్థులు తప్పించుకొనే అవకాశాలు తక్కువ అని చెప్పవచ్చు. ●

# నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు

చిలగాని జనార్ధన్


నేటి బాలలే రేపటి భావిభారత పౌరులంటారు. నేటి బాలలు అన్ని రకాల వివక్షకు గురౌతున్నారు. ఆదరణకు నోచుకోవడంలేదు. అనేక సంఘటనలు, వివిధ సర్వేల నివేదికలే ఇందుకు నిదర్శనం. చిన్నారులపై లెంగికదాడులు, వేధింపులు, హత్యలు నిత్య కృత్యాలౌతున్నాయి. గర్భంలోనే వివిధ లోపాలు, ఆతరువాత 18ఏళ్ల వరకు వివిధ రుగ్మతలు, అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వివిధ విభాగాల్లో ప్రపంచ, దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేల నివేదికలు ఆందోళనలు కలిగిస్తున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా ప్రిమెచ్యూర్ బేబీస్ ఇండియాలోనే పుడుతున్నట్లు బర్న్ టూ సూన్ సంస్థ నివేదిక వెల్లడించింది. సంవత్సర కాలంలో ప్రపంచ వ్యాప్తంగా కోటి 34లక్షల మంది నెలలు నిండని శిశువులు జన్మిస్తుండగా ఇందులో అత్యధికంగా ఇండియాలోనే 32లక్షల మంది ఉన్నట్లు నివేదిక వెల్లడించడం ఆవేదన కల్గిస్తోంది. తల్లుల్లో వివిధ లోపాలే కారణమని తెలుస్తుంది. బాలికల వివాహాలు, 35 ఏళ్లకు గర్భం దాల్చడం లాంటి కారణాలుగా వైద్యరంగ నిపుణులు విశ్లేసిస్తున్నారు. ఇక ఆకలి సూచిలో ప్రపంచంలో ఇండియా 105వ స్థానంలో నిలిచింది. పిల్లల్లో పౌష్టికాహార లోపం, మరణాల్లో శ్రీలంక, బంగ్లా, నేపాల్ కంటే భారత్ అధ్వాన్నంగా ఉన్నన్నట్లు గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికలో స్పష్టమైంది. వయస్సు తగ్గా హైట్, వెయిట్ ఉండడం లేదనేది నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రపంచ బ్యాంకు సైతం వెల్లడించిన నివేదికలో ఆశ్చర్యం కలిగించే అంశాలు వెలుగుచూశాయి. మన దేశంలో 12.9కోట్ల మంది దుర్భర జీవితాలు గడుపుతున్నారట. రోజుకు సగటున వారి ఆదాయం రూ. 181 మాత్రమే. దీంతో పిల్లల్లో పౌష్టికాహార లోపం, వివిధ రుగ్మతలతో బాధపడుతున్నట్లు స్పష్టమోతుంది. భారత ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు స్త్రీ, శిశు సంక్షేమశాఖల ద్వారా పలుపథకాలు అమలు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు ఇవ్వడంలేదు.అంగన్‌వాడీ, బాలలకేంద్రాల్లో పలుకార్యక్రమాలు చేపడుతున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం, బాలామృతం, సప్లిమెంటరీ న్యూట్రిషియన్ పంపిణీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా, లక్ష్యం చేరడంలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వసతిగృహాల్లో ఆహారం అందిస్తున్నా,పౌష్టికాహార లోపం బాధిస్తూనే ఉంటుంది. దీంతో పిల్లలు శారీరక, మానసిక, విద్యాపరంగా ఎదగడం లేదు. దేశ వ్యాప్తంగా బాలల హక్కులకు భంగం కలుగుతుంది. పిల్లలు వివిధ రూపాల్లో వివక్ష, వేధింపులకు గురౌతున్నానే ఉన్నారు.పేద,మధ్య తరగతి కుటుంబాల్లోని ఎక్కువ మంది పిల్లలకు పౌష్టిహారం, నాణ్యమైన విద్య, వైద్యం కలగానే ఉంటుంది. 2009లో విద్యాహక్కు చట్టం ద్వారా 6 నుండి 14ఏళ్లలోపు పిల్లలకు నిర్బంధవిద్య, 2020లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా 18 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత విద్యను అందించేచట్టం వచ్చినా పెద్దగా ఫలితం లేకుండాపోయింది. సర్వశిక్ష అభియాన్ ద్వారా ఉచితపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం పథకాలు పెద్దగా ఫలితాలు ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులోని లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు చేయడంలేదు. చట్టసభల్లో వీటిపై విస్తృతచర్చ, క్షేత్రస్థాయిలో అధికారుల్లో సమీక్షలూ నామమాత్రంగానే ఉంటున్నాయి. ఈపరిస్థితుల్లో కేంద్రప్రభుత్వం మహిళా,శిశుసంక్షేమానికి తగినంత నిధులు కేటాయించాల్సి ఉండగా అత్తెసరు మాత్రమే కేటాయిస్తూ వివక్షచూపుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 48లక్షలకు పైగా కేంద్రబడ్జెట్‌లో పోషన్ అభియాన్‌కు రూ.రూ.21,100కోట్లు, బేటీ పడావో బేటీబచావో స్కీమ్‌కు రూ.629 కోట్లుమాత్రమే కేటాయించడం పిల్లలు,మహిళా ఆరోగ్యంపై వివక్షకు నిదర్శనంగా చెప్పవచ్చు.ప్రభుత్వ పథకాల్లో లోపాలు, కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, సమాజంలోని దురలవాట్ల ప్రభావం పిల్లలపై ప్రభావాలు చూపుతున్నాయి. తల్లిదండ్రులిద్దరూ దినమంతా కష్టపడితేగాని కుటుంబం గడువని పరిస్థితుల్లో పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ, సంక్షేమం చూసే పరిస్థితులు లేకుండా పోయాయి. దీంతో సమాజ ప్రభావం పిల్లలపై పడుతుంది. బాలలు తెలియకుండానే ప్రలోభాలకు గురౌతున్నారు. ఇంటర్‌నెట్ విస్తరించిన నేపథ్యంలో ప్రధానంగా సెల్‌ఫోన్‌ను పిల్లలు వినియోగించడంతో తప్పుడు మార్గాల్లో వెళ్తున్నారు. ప్రసార మాధ్యమాలు కూడా పిల్లలపై ప్రభావం చూపుతున్నాయి. ఆన్‌లైన్ గేమ్స్,ఇతర యాప్‌ల ప్రభావం పిల్లలపై పడుతోంది. చదువుకన్నా వీటికే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళన కల్గిస్తుంది. వీటితోపాటు మత్తు పదార్థాల వ్యసనాలకు బానిసలౌతున్నారు. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, హత్యలు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయి. ఏదో ఓ చోట పిల్లలపై అఘయిత్యాలు చోటు చేసుకోవడం సర్వత్రా చర్చకు తెరలేపుతున్నాయి. ●

# సర్వే కష్టాలు ప్రభుత్వ విద్యకు నష్టాలు!



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల(సమగ్ర ఇంటింటి కుటుంబ)సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సర్వే ఉద్దేశం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ అంశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడానికి దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ, ఈ విద్యాసంవత్సరం మధ్య భాగంలో ఈ సర్వేను చేపట్టడం, అందులో ఎస్జిటి ఉపాధ్యాయులనే ఈ సర్వేలో పాల్గొనేలా చేయడం జరిగింది. దీనివల్ల ప్రాథమిక విద్య నష్టపోతుందని చెప్పడంలో ఫోర్త్ ఎస్టేట్, ప్రతిపక్షాలు, ఉపాధ్యాయ సంఘాలు, పేరెంట్స్ కమిటీలు సరైన పాత్రను పోషించలేదనేది వాస్తవం. అయినా ప్రభుత్వ ఆదేశానుసారం ఎస్జీటీ ఉపాధ్యాయులు సర్వేలో అనేక కష్టాలు పడుతూ పలుచోట్ల ఎన్యుమరేటర్లకు ఎదురు ప్రశ్నలు వేసినా, చీత్కారాలు, చీవాట్లు, అమానుషంగా వారిపై కుక్కలతో దాడి చేయించినా, కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకున్నా, 75 ప్రశ్నలను బుక్‌లోని కోడ్లతో క్రోడీకరిస్తూ ఫార్మెట్ నింపడం జరిగింది. ఒకపూట బడి చెప్తూ మిగతా కాలంలో సర్వేను పూర్తి చేసి చివరి అంకానికి చేరినారు. వాస్తవంగా ఉపాధ్యాయులను బడికి, బోధనకు దూరం చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం జరిగింది. ఇలాంటి సర్వే గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసింది. ఆ వివరాలు నేటికీ బయటికి రాలేదు. అలాగే ఈ మధ్య బీహార్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వే వివరాలను విధానపరమైన నిర్ణయాల్లో పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఏదేమైనా ఒక వ్యవస్థను అంచనా వేయడానికి ఇంకో వ్యవస్థను బలిపీఠం ఎక్కించడం భావ్యం కాదు!. ఇలాంటివి వేసవి సెలవుల్లో చేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు వాస్తవాలు గ్రహించి ప్రాథమిక విద్య పటిష్టతకు పూనుకొని ముందుకు సాగాలి. ప్రాథమిక పాఠశాలల మూసివేతకు దారి తీస్తున్న పరిణామాల చూసినట్లయితే ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే? అదేనేమో అనిపిస్తుంది. ప్రాథమిక పాఠశాలలు గత కొన్ని రోజులుగా సర్వే



పేరుతో ఒంటి పూట బడులు మాత్రమే నడుస్తున్నాయి. ఇక సర్వే చివరి దశకు చేరుతోంది. ఇక పూర్తి సమయం చదువులకు కేటాయించుకోవచ్చు అని ఊహించుకునే తరుణంలో ఆన్లైన్ డేటా కూడా ఉపాధ్యాయులు దగ్గరుండి చేయించాలంటున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే "మూల్గే నక్కపై తాటి పండులా" మారింది. ప్రాథమిక పాఠశాల విద్య పటిష్టత మీద ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. దీనివల్ల మళ్లీ కొన్ని రోజుల పాటు బడులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి తప్పదు. తద్వారా ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులు శాశ్వతంగా దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. వీటిపై ఏ ఉపాధ్యాయ సంఘం నోరు మెదపకపోగా, ఖాళీగా ఏర్పడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోటీపడి ఓటర్ల నమోదు, ప్రచారంలో తలమునకలై ఉన్నారు. కంటితుడుపు చర్యగా పేపర్ స్టేట్మెంట్స్ ఇచ్చి ఊరుకుంటున్న తీరు బాధ్యతారాహిత్యం కాదా!. ఉపాధ్యాయ సంఘ నాయకుల్లారా ఎస్జీటీ ఉపాధ్యాయుల ఎన్యుమరేషన్ డ్యూటీ పై ఎలాగూ మీరు స్పందించలేదు. ఎస్‌జిటి లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోవడమే నిర్లక్ష్యానికి కారణమా అనిఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు ప్రాథమిక విద్య ప్రమాదపు టంచుల్లో ఉన్నా.. అంతే నిర్లక్ష్యంతో వ్యవహరిస్తారా!. ఒక్కసారి ఆలోచించండి. ఈరోజు ప్రాథమిక పాఠశాలలు మూసివేస్తే రేపు ఉన్నత పాఠశాలలే మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఏ సంఘం కూడా ఆలోచించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంఘ నాయకులందరు కళ్లు తెరవండి. పాలకుల్లారా. ప్రాథమిక విద్యకు రాబోవు ప్రమాదాన్ని గుర్తించి డాటా ఎంట్రీ వర్క్‌ను ఉపాధ్యాయులకు కేటాయించకుండా చూడాల్సిన బాధ్యతనైనా భుజాలపై వేసుకోండి. ఒకవైపు సర్వే జరుగుతున్నప్పుడే గ్రామ కార్యదర్శి, సూపర్‌వైజర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, విద్యాధికారులు, ఎంపీడీవో, కలెక్టర్ లాంటి ఉన్నతాధికారులు సర్వేపై ట్రైనింగ్‌లో సరైన అవగాహన కల్పించకపోగా, పర్యవేక్షణ పేరుతో దినవారీ టార్గెట్ పెంచుకుంటూ వేగంగా చేయాలంటూ ఎస్‌జీటీలపై మానసిక ఒత్తిడి చేసినది కాదనలేని నిజం. మరోవైపు విద్యార్థులను, ఉపాధ్యాయులను చదువులకు దూరం చేసి పర్యవేక్షణ పేరుతో ఎస్జిటిలను మనోవేదనకు గురిచేయబోతుంది. ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు వేసి విద్యార్థుల అభ్యసన స్థాయి పర్యవేక్షణకు పూనుకోబోతుంది. ఎస్జిటి ఉపాధ్యాయులు చేయని నేరానికి శిక్షలు అనుభవించాల్సిందేనా!. ఇలా విద్యా సంవత్సరంలో అనేక బోధనేతర పనులను అప్పగిస్తూ ఉపాధ్యాయులను బలిపీఠం ఎక్కించడం భావ్యం కాదు?. వెంటనే ప్రభుత్వం ప్రాథమిక విద్యను పటిష్ట పరచడానికి ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించి పూర్తి సమయాన్ని బోధన వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది. ●

# ఉద్రిక్తతలకు దారితీసిన మేవాడ్ మహారాజు పట్టాభిషేకం



**జైపూర్, నవంబరు 26:** రాజస్థాన్‌లో ఉదయ్‌పూర్ రాజవంశంలో కొత్త మహారాజు పట్టాభిషేకం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మేవాడ్ 77వ రాజుగా పట్టాభిషిక్తుడైన విశ్వరాజ్‌సింగ్ ఆయన సహచరులను ఉదయ్‌పూర్ ప్యాలస్‌లోకి ప్రవేశం చకుండా రాజకుటుంబంలోని దాయాదులు అడ్డుకున్నారు. దీనితో ఇరు వర్గాలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చెలరేగాయి. రాజ్‌పుత్ రాజు మహారాణాప్రతాప్ వారసులయిన మహేంద్రసింగ్ మేవాడ్, అరవింద్‌సింగ్ మేవాడ్‌లమధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో మేవాడ్ రాజ్య 76వ మహారాజుగా ఉన్న మహేంద్రసింగ్ ఇటీవలే కన్నుమూసారు. ఆయన కుమారుడు బిజెపి ఎమ్మెల్యే విశ్వరాజ్ సింగ్ మేవాడ్ 77వ రాజుగా సోమవారం పట్టాభిషేకం చేసారు. చితోర్‌ఘడ్‌కోటలో సోమవారం ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆ తర్వాత సాంప్రదాయం ప్రకారం కులదైవం ఏకలింగనాథ్ ఆలయం, ఉదయ్‌పూర్‌లోని సిటీప్యాలెస్‌లో కొత్త మహారాజు అడుగుపెట్టాలి. పట్టాభిషేకంపై ఆగ్రహించిన అరవింద్‌సింగ్ కొత్తరాజుకు వ్యతిరేకంగా ప్రకటన చేసారు. ఉదయ్‌పూర్‌లోని రాజకుటుంబానికి చెందిన ట్రస్ట్‌కు ఛైర్మన్, మేనేజింగ్‌ట్రస్టీగా ఉన్నారు. ప్యాలెస్, ఏకలింగనాథ్ ఆలయం ఆయన నియంత్రణలోనే ఉండటంతో మహారాజు విశ్వరాజ్‌సింగ్‌ను కోటలోకి రానీయమని ఆదేశాలు ఇచ్చారు. ముందుజాగ్రత్త చర్యగా ప్యాలెస్ వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. ఈక్రమంలోనే రాత్రి నూతన మహారాజు విశ్వరాజ్‌సింగ్ తన మద్దతుదారులతో కలిసి కోట వద్దకువెళ్లారు. చకానీ అరవింద్‌సింగ్ కుమారుడు ఆయన వర్గం వీరిని లోనికి రాకుండా అడ్డుకుంది. దీనితో విశ్వరాజ్‌మద్దతుదారులు బారికేడ్లను దాటుకుని బలవంతంగా లోనికి వెళ్లేందుకుప్రయత్నించగా ఉద్రిక్తతలుచోటు చేసుకున్నాయి. ఇరువర్గాలు రాళ్లతదాడికి దిగడంతో అనేకమంది గాయపడటంతో పోలీసులు వారిని చెదరగొట్టారు.



# బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు

**ఢాకా, నవంబరు 26:** బంగ్లాదేశ్‌లోని ఢాకా విమానాశ్రయంలో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై భారత కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, ఆయనను విడిపించాలని ఇస్కాన్ ఆలయ అధికారులు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. 'ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లోని ఢాకా పోలీసులు అరెస్టు చేశారనే వార్తలను మేము చూశాం. అక్కడి అధికారులు ఇస్కాన్‌పై తప్పుడు ఆరోపణలు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి మాది శాంతి, ప్రేమ గల భక్తి ఉద్యమం అని తెలియజేయాలి. కృష్ణదాస్‌ను వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని రాసుకొచ్చారు. బంగ్లాదేశ్ మీడియా కథనాల ప్రకారం ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనలకు దిగాయి.



దేశంలో ఐక్యత కావాలంటే

# విద్వేషాలను మానుకోవాలి

### బిజెపిపై మండిపడ్డ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణకు ఇవిఎంలు వద్దని, బ్యాలెట్ పేపర్లే తాము కోరుకుంటున్నామన్నారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దేశంలో ఐక్యత కావాలంటే విద్వేషాలను విస్తరించడం మానుకోవాలని బిజెపిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బ్యాలెట్ పేపర్‌కు తిరిగి వచ్చేందుకు భారత్ జోడో యాత్ర తరహాలో ప్రచారం చేయాలని ఖర్గే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కొందరు రాజ్యాంగాన్ని పొగిడి, దానికి నమస్కరించి భక్తిని ప్రదర్శిస్తుంటారన్నారు. ఈ యాత్రలో ఆయనతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కదిలి వచ్చారని తెలిపారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో దోపిడి

## ఓ మహిళ నుంచి రూ.4కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు



**ముంబయి, నవంబరు 26:** అమాయకులను భయపెట్టి ఆన్‌లైన్లో డబ్బు కాజేసేందుకు సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు పేరిట కొత్త మోసానికి తెరతీస్తున్నారు. 77 ఏళ్ల మహిళను సైబర్ నేరగాళ్లు కొన్ని రోజుల పాటు డిజిటల్ అరెస్టు చేసి ఏకంగా రూ.4 కోట్లు కాజేసిన ఘటన ముంబయిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి నగరంలో ఓ వృద్ధ జంట నివాసముంటోంది. కొన్ని రోజుల క్రితం ఆమెకు వాట్సాప్‌లో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కాల్ వచ్చింది. అతడు పోలీస్ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకున్నాడు. తైవాన్‌కు మీరు పంపిన పార్సిల్‌ను అడ్డుకున్నాం. అందులో అయిదు పాస్‌పోర్టులు, బ్యాంక్‌కు సంబంధించిన కార్డులు, ఇతర వస్తువులు సహా ఎండిఎంఎ డ్రగ్స్‌లను స్వాధీనం చేసుకున్నాం అని అన్నాడు. తాను ఎలాంటి పార్సిల్ పంపలేదని, తనకు ఎలాంటి సంబంధం లేదంటూ ఆమె అన్నారు. అయినప్పటికీ ఆ వ్యక్తి మాత్రం తమ వద్ద ఆధార్ కార్డు సహా కొన్ని వివరాలు ఉన్నాయని తాము విచారిస్తున్న మనీలాండరింగ్ కేసుతో మీ వివరాలు ముడిపడి ఉన్నాయంటూ బెదిరించాడు. దీనిపై మీకు స్పష్టత రావాలంటే తాము చెప్పిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడొచ్చంటూ నమ్మించాడు. మీరు డిజిటల్ అరెస్టు అయ్యారని మేం చెప్పేదాకా స్క్రీన్ ముందు నుంచి కదలొద్దు అని చెప్పాడు. అంతేకాకుండా ఈ విచారణ గురించి ఇతరులకు చెప్పకూడదంటూ బెదిరించాడు. ఈ క్రమంలోనే మరో వ్యక్తి ఐపిఎస్ ఆఫీసర్ ముసుగులో ఆమెతో మాట్లాడి బ్యాంకు వివరాలు సేకరించాడు. కొంత డబ్బును పంపాలని కేసులో మీరు నిర్దోషి అని తేలితే తిరిగి ఇస్తామన్నారు. అలా కొన్ని రోజుల పాటు డిజిటల్‌అరెస్టు చేసిన సైబర్ నేరగాళ్లు కొంచెం కొంచెంగా ఆమె నుంచి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కాజేశారు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో తన కుమార్తెకు విషయాన్ని వివరించింది. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# రాహుల్ ద్వంద్వపౌరసత్వంపై పిటిషన్



**న్యూఢిల్లీ, నవంబరు 26:** కాంగ్రెస్ నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పౌరసత్వం పరిశీలనచేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. రాహుల్ బ్రిటన్ పౌరుడని, ఈనేపథ్యంలో ఆయన భారత పౌరసత్వాన్ని రద్దుచేయాలంటూ దాఖలయిన పిటిషన్‌పై స్పందించాలని అలహాబాద్ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. న్యాయవాది బిజెపినేత విఘ్నేశ్ శిశిర్ ఈ పిటిషన్ వేసారు. అలాగే కాంగ్రెస్‌నేత పౌరసత్వం పైనా సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి గడచిన కొంతకాలంగా రాహుల్ గాంధీ బ్రిటన్‌పౌరుడని ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ దేశంలో నమోదయిన ఒక కంపెనీకి రాహుల్ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు స్వామి చెప్పారు. ఇదే విషయమై 2019లో కేంద్రహోంమంత్రిత్వశాఖకు ఆయన లేఖ రాసారు. వేరేదేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని 9వ అధికరణం, భారతీయ పౌరసత్వ చట్టం 1955ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఈ వ్యవహారంలో తదుపరి విచారణ డిసెంబరు 19వ తేదీ జరుగుతుంది.

# 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

### మహారాష్ట్ర, హర్యానా ఓటములపై సమీక్ష



**న్యూఢిల్లీ, నవంబరు 26:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘోరపరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆపార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి విశ్లేషించాలని నిర్ణయించింది. ఈనెల 29న కేంద్ర వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని అగ్రనేతలందరూ ఈసమావేశంలో పాల్గొనాల్సి ఉంది. ఈ రెండురాష్ట్రాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడానికి కారణాలేమిటని లోపాలు ఎక్కడున్నాయనే అంశాలు సిడబ్ల్యుసి సమావేశంలో చర్చకు రానున్నాయి. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నారు. ఈమధ్యకాలంలో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లోను మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాలను చవిచూసింది. ఆ రెండు రాష్ట్రాల్లోనూ గెలుపు తమదేనన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ ఉంది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. హర్యానాలో పూర్తిగా అధికార బిజెపికి వ్యతిరేక పవనాలు వీచినా ఆపరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేక పోయిందని మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత మెండుగా ఉన్నా ప్రతిపక్షంలోని మహావికాస్ అఘాడి తనకు అను కూలంగా మలుచుకోలేకపోయిందన్న విమర్శలు కూటమిలోనే వ్యక్తం అవుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోనే ఈ అంశాల న్నింటినీ విశ్లేషించాలని నిర్ణయించారు.


### ఛత్తీస్‌గఢ్‌లో పట్టాలు తప్పిన గూడ్స్‌రైలు

# రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం




**రాయ్‌పూర్, నవంబరు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో రైల్వే డివిజన్‌లో బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. మంగళవారం ఉదయం పదకొండు గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడినట్లు రైల్వే అధికారులు తెలిపారు. బొగ్గు లోడ్‌తో కూడిన గూడ్స్ రైలు బిలాస్‌పూర్ నుంచి కట్నీకి వెళుతోంది. ఈ క్రమంలో ఖోంగ్‌సార్ మధ్య రైలు పట్టాలు తప్పింది. ఏకంగా రైలులోని 20 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్‌ను క్లియర్ చేసిన రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాలు తప్పడానికి గల కచ్చితమైన కారణాలు విచారణ తర్వాత తెలుస్తాయని అధికారులు తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. ఈ ఘటనలో ఆ మార్గంలో నడిచే పూరీ యోగ్నాగ్రి రిషికేష్ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్, దుర్గ్–ఎంసిటిఎం (ఉధంపూర్) ఎక్స్‌ప్రెస్ సహా పలు ప్యాసింజర్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆయా రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు.

# జీమెయిల్, వాట్సాప్‌లపై జమ్ముకాశ్మీర్ బ్యాన్




**శ్రీనగర్, నవంబరు 26:** ప్రభుత్వంలోని సున్నితమైన అధికారిక దస్త్రాలను వాట్సాప్ జీమెయిల్ వంటి థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారాలను ఉపయోగించకుండా జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధించింది. సాధారణపరిపాలనశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లపై డేటా లీక్,భద్రతా ఉల్లంఘనలు పెరిగే ప్రమాదం ఉందని ఉత్తర్వుల్లో వివరించింది. వాట్సాప్, జీమెయిల్‌వంటి యాప్స్ సున్నితమైన రహస్య డేటాను నిర్వహించేందుకు వీలుగా రూపొందించలేదని స్పష్టం చేసింది. అన్ని వ్యవస్థలు ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు అవసరమైన కఠినమైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. అధికారులు, ఉద్యోగులు థర్డ్‌పార్టీ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగిస్తున్న తీరు పాలనా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కీలకమైన సమాచారం బయటపడితే భద్రత సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. థర్డ్‌పార్టీ టూల్స్‌తో సున్నితమైన గోప్యంగా ఉంచాల్సిన సమాచారాన్ని పంపిన సందర్భంలో అనధికారిక యాక్సెస్, డేటా లీక్‌భద్రతా ఉల్లంఘనలు తదితర అనేక సమస్యలకు దారితీయవచ్చని వెల్లడించింది. సున్నితమైన సమాచారం నాలుగు కేటగిరీలుగా విభజించారు. టాప్‌సీక్రెట్, సీక్రెట్, కాన్ఫిడెన్షియల్; రిస్ట్రిక్టెడ్‌కేటగిరీలుగా చేర్చింది. టాప్‌సీక్రెట్, సీక్రెట్ డాక్యుమెంట్స్ ఇంటర్నెట్ ద్వారా షేర్‌చేయరు. కేవలం ఎస్‌ఎజి గ్రేడ్ ఎన్‌క్రిప్షన్‌తో క్లోజ్డ్ నెట్‌వర్క్‌ద్వారా మాత్రమే సంబంధిత సమాచారాన్ని పంపనున్నారు. ప్రభుత్వ ఈమెయిల్స్, ప్రభుత్వ ఇన్‌స్టంట్‌మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో కాన్ఫిడెన్షియల్, పరిమితమైన సమాచారాన్ని పంపేందుకు ఉపయోగపడాలని ప్రభుత్వం సూచించింది. ఈ ఆఫీస్ వ్యవస్థలో సరైన ఫైర్‌వాల్ వైట్‌లిస్ట్ చేయబడిన ఐపి అడ్రస్‌లను ఉపయోగించాలని ఆదేశించింది. రహస్య డేటాపై చర్చిస్తున్న సమయంలో అమెజాన్ ఎకో, యాపిల్‌హోంపాడ్, గూగుల్‌హోమ్ మొదలయిన డిజిటల్ అసిసెంట్ డివైజ్‌లకు దూరంగా ఉండాలని ఆదేశించింది.

# ఉక్రెయిన్‌పై డ్రోన్లతో పేట్రేగిపోయిన రష్యా



**మాస్కో, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యామరోసారి డ్రోన్లతో రెచ్చిపోయింది. ఒకేసారి 188 డ్రోన్లప్రయోగించి అతలాకుతలంచేసింది. ఈసారి రికార్డుస్థాయిలో డ్రోన్లప్రయోగించినట్లు రష్యా రక్షణశాఖ ప్రకటించింది. అయితే వీటిలో చాలాడ్రోన్లను అడ్డుకున్నట్లు తేలింది. ఈ దాడ కారణంగా భవనాలు, జాతీయ పవర్‌గ్రిడ్‌తో సహా కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 17 ప్రాంతాల్లోజరిగిన దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. సరిహద్దుప్రాంతంలో ఉక్రెయిన్ ఉంచిన 39 డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇటీవలే వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ వెల్లడించారు. 800 కెవిబి శ్రేణికి చెందిన 1500 కిలోల బరువున్న బాంబులతో దాడులుచేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉన్నట్లు రష్యా నుంచి పారిపోయిన ఒక సైనికుడు తెలిపాడు. రష్యా అణుస్థావరాల్లో పరిస్థితులు వివరించాడు. ఈ నేపథ్యంలోనే పుతిన్ అణ్వాయుధాలు వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు పెరిగాయి.

# ఉక్రెయిన్‌తో పోరాటం మొదలైనప్పడే రష్యాలో అణ్వస్త్రాలు సిద్ధం

**మాస్కో, నవంబరు 26:** ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే రష్యాలోని అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ విషయాన్ని ఆ దేశం నుంచి పారిపోయిన ఆంటోన్ అనే సైనికుడు వెల్లడించాడు. అతడు రష్యాలో ఓ అణుస్థావరానికి రక్షణ బృందంలో ఆఫీసర్‌గా పని చేశాడు. ఇటీవల అతడిని ఓ రహస్య ప్రదేశంలో బిబిసి ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా రష్యా అణు స్థావరాల్లో పరిస్థితులను ఆయన వివరించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు తాము కేవలం యుద్ధ విన్యాసాల



సమయంలో మాత్రమే సాధన చేసే వాళ్లమని, కానీ, కీవ్‌పై దండయాత్ర మొదలైన నాడే పూర్తిస్థాయి అణు దాడికి సిద్ధమైనట్లు వెల్లడించాడు. ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన మూడు రోజుల తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ అణుదళాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ప్రకటించారు. దీంతో తాము పూర్తిగా అణుస్థావరాల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని ఆంటోన్ వెల్లడిం చాడు. అక్కడ రష్యా టివి తప్ప మరే ప్రసారాలు ఉండవని పేర్కొన్నాడు. దాదాపు మూడు వారాల తర్వాత అణు స్థావరాల్లో పరిస్థితులు మళ్లీ సాధారణ స్థితికి తీసుకొస్తూ ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపాడు. రష్యా అణు స్థావరాల్లో పనిచేసే వారి ఎంపికకు అత్యంత కఠిన పరీక్షలు నిర్వహిస్తారని ఆంటోన్ వెల్లడించాడు. దీనిలో నిర్బంధ సైనికులకు అసలు చోటే లేదని తెలిపాడు. తరచూ ఇక్కడి ఉద్యోగులందరికీ లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిస్తారని.. జీతాలు కూడా భారీగానే ఉంటాయని చెప్పాడు. వీరిని యుద్ధ క్షేత్రంలోకి పంపరు.

కేవలం అణు దాడులు చేయడం లేదా, వాటిని తిప్పికొట్టడం కోసమే వినియోగిస్తారు. ఇక్కడి ఉద్యోగులను వారి తల్లిదండ్రులు కలవాలన్నా కొన్ని నెలల ముందే దేశంలోని అత్యున్నత భద్రతా సంస్థల అనుమతి పొందాలి. తాను అణ్వాయుధాలకు కాపలా కాజే ర్యాపిడ్ రియాక్షన్ ఫోర్స్‌లో పనిచేసేవాడినని ఆంటోనీ చెప్పాడు. రష్యా వద్ద మొత్తం 4,380 అణ్వాయుధాలు ఉన్నాయి. వీటిల్లో 1,700 వినియోగానికి సిద్ధంగా ఉంచారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పుతిన్ నాన్ స్ట్రాటజిక్ అణ్వాయుధాలను వాడే అవకాశం ఉందన్న ఆందోళనలు నెలకొన్నాయి.

# పాకిస్థాన్‌లో పిటిఐ ఆందోళనపై అణిచివేత షురూ

**కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ**



**ఇస్లామాబాద్, నవంబరు 26:** పాకిస్థాన్‌రాజధాని ఇస్లామాబాద్‌లో పిటిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకు న్నాయి. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను వెంటనే విడు దలచేయాలని డిమాండ్‌చేస్తూ భారీ సంఖ్యలో కేడర్ వీధుల్లోకి రావడంతో ఆర్మీ జోక్యం అని వార్యం అవుతున్నది. పోలీసులతో వాగ్వాదానికి దిగిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. నలుగురు భద్రతాసిబ్బంది, ఒకపోరుడు ఈ ఘర్షణల్లో చనిపోయారు. పాకిస్థాన్ ఆర్మీ వెంటనే రంగంలోకి దిగింది. సెక్షన్ 245 కింద షూట్ ఎట్ సైట్ ఆర్డర్లు ఇచ్చారు. బయటిశక్తుల ప్రమేయం ఉన్నట్లుయినా, యుద్ధవాతావరణాలను రెచ్చగొట్టినా వెంటనే కాల్పులుజరిపి నియంత్రణలోకి తీసుకురావాలని ఆర్మీ ఆదేశాలు జారీచేసింది. ఎవ్వరినీ ఉపేక్షించవద్దని ఆర్మీ హెచ్చరికలుజారీచేసింది. కర్రలు, రాళ్లు, ఇతర ఆయుధాలతో భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చిన పిటిఐ మద్దతుదారులపైప్రభుత్వం కఠిన అణిచివేత కార్యాచరణ చేపట్టింది. 2018 నుంచి 2022 వరకూ ప్రధానిగా ఉన్న క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పాకిస్తానీ ప్రస్తుత ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ కేసుల విచారణలో జైలుశిక్ష ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. అంతేకా కుండా ఎన్నికల్లో పోటీకికూడా అనర్హత వేటు పడింది. డజన్లకొద్దీ లీగల్ కేసులు ఆయనపై నమోదయ్యాయి. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసినవారిపై దేశద్రోహం, దేశ భద్రతకు ముప్పువాటిల్లే చర్యలకు పాల్పడినతరహాలోకేసులు నమోదయ్యాయి. రాజకీయంగా మళ్లీ రాకుండా ఉండేందుకే ఇమ్రాన్‌ను జైలులోనే ఉంచేటట్లు విద్రోహం కేసులునమోదు చేసిందని పిటిఐ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్‌పార్టీ ఎక్కువ సీట్లు గెలిచింది. సంకీర్ణ పార్టీలు కూటమి ఏర్పడే అవకాశం ఉన్నా మిలిటరీ ప్రభావం ఎక్కువ పనిచేసి వారిని అధికారంలోకి రాకుండాచేసిందని వారి వాదన. ఇమ్రాన్‌ను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల రిగ్గింగ్ జరిగినందున వెంటనే రద్దుచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ మళ్లీ జరగా లని కోరుతున్నారు. ప్రభుత్వచర్యలకు నిరసనగా ఎప్పటికప్పుడు పిటిఐ కేడర్ నిరసనలు చేస్తూనే వచ్చింది. గత ఏడాది ఆగస్టులో ఇమ్రాన్‌ఖాన్ మళ్లీ జైలుకువెళ్లారు. పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ విధ్వంసక శక్తులు ప్రవేశించాయని, విప్లవం తెస్తున్నాయని, రక్తపాతం ఉండకూడదన్న లక్ష్యంతో సహనంతో ఉన్నట్లు తెలిపారు. ఇదేమీ శాంతియుత నిరసన కాదని, ఉగ్రవాద ప్రదర్శన అని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వీధుల్లోకి 20వేల మంది పోలీసులు, అనేక మంది సైనికులు వచ్చారు. లాఠీలు, తుపాకులు, రైఫిళ్లు, టియర్‌గ్యాస్ గోళాలు, దాడులు అరికట్టే ప్రత్యేక దళాలు రంగంలోకి దిగాయి.

# ముంబై మారణహోమానికి 16యేళ్లు



**ముంబయి,నవంబరు 26:** దేశంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు మారణహోమం సృష్టించి నేటికి సరిగ్గా 16 ఏళ్లు అవుతోంది. ఆరోజు నగరంలో అనుభవించిన పౌరుల నరకయాతన, ఆర్తనాదాలు ఇప్పటికీ ప్రజల్లో కళ్లల్లో మెదులుతూనే ఉంటాయి. 2008వ సంవత్సరంలో నవంబరు 26వ తేదీ ముంబైలో మారణకాండ .. నరమేధం బరితెగించిన ఉగ్రమూక దేశ ఆర్థిక రాజధానిని తూటాలతో తూట్లు పడేలా చేసింది. ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసింది. నేటికీ మానని గాయాలతో నాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు నాడు అమరులైన వారి కుటుంబాలు. 2008వ సంవత్సరంలో ఇదేరోజు జరిగిన ఉగ్రదాడితో భారతదేశం చిగురుటాకులా వణికిపోయింది. ప్రపంచ దేశాలు కూడా ఈ ఉగ్రదాడి ని తీవ్రంగా ఖండించాయి. రాత్రి 9గంటల 30 నిమిషాలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రద్దీగా ఉన్న రైల్వే స్టేషన్ లో చొరబడి ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి 166 మంది బలి ఛత్రపతి శివాజీ టెర్మినస్ తో పాటు 12 చోట్ల ముష్కరుల దాడి .166 మంది బలి ఏకే 47 తుపాకులని ఎక్కుపెట్టి జరిపిన కాల్పుల్లో 58 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఊహించని దాడికి ప్రజలు అక్కడి నుంచి భయంతో పరుగులు తీశారు. అక్కడి నుండి వీధుల్లోకి వెళ్లి న ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. నారీమన్ లైట్ హౌస్ ,ఒబెరాయ్ ట్రైడెంట్, కామా హాస్పిటల్ ,తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా కాల్పులు, బాంబుల దాడులతో ముంబై నగరం భీతిల్లి పోయింది. దాదాపు అరవై గంటల పాటు సాగిన మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోగా వేల సంఖ్యలో ప్రజలు క్షతగాత్రులయ్యారు.మరణించిన వారిలో 18 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. ఉగ్రవాదులను అడ్డుకునే క్రమంలో అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ హేమంత్ కర్కరే, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లోని మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబై అదనపు పోలీసు కమిషనర్ అశోక్ ఖాన్ తదితరులు అమరులయ్యారు. ఛిద్రమైన మృతదేహాల తో, క్షతగాత్రుల ఆర్తనాదాలతో, మిన్నంటిన బంధువుల రోదనలతో ముంబై నగరం నాటి మారణకాండను నేటికీ మరచిపోలేకపోతుంది. లష్కరే తోయిబా కు చెందిన పది మందిలో తొమ్మిది మందిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. ఇక ఈ ఉగ్రదాడిలో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాది అజ్మల్ కసబ్ ను ప్రాణాలతో పట్టుకున్నారు.ఈ కేసులో కసబ్‌కు ఉరి శిక్ష విధించడంతో అతన్ని ఉరి తీశారు.నాటి మారణకాండలో మృతి చెందిన వారి కుటుంబాలు నేటికీ తమ వారి కోసం రోదిస్తున్నాయి. అలాంటి నరమేధం మరోసారి పునరావృతం కాకుండా గడచిన పదేళ్లలో కేంద్రం అనేక చర్యలుచేపట్టింది. మెరుపుదాడులతో ఉగ్రవాదుల వెన్నులో వణుకుపుట్టించింది. సరిహద్దుప్రాంతాలు మినహా దేశంలో మరెక్కడా వీరికి ప్రవేశం లేకుండా కట్టుదిట్టమైన ఏజెన్సీలను ఏర్పాటుచేయడంవల్లనే కొంతమేర శాంతియుత జీవనం కొనసాగుతోంది.

# ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలి

## - బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి నివాళిని అర్పిస్తున్న మధుకర్‌జీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల హక్కుల గురించి రాజ్యాంగం ఏం చెప్పిందో తెలుసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో "సంవిధాన్ దివస్" (రాజ్యాంగ దినోత్సవం) జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటం ముందు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచి "సంవిధాన్ గౌరవ్ దివస్".. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశం ఈ స్థితిలో ఉందంటే మన రాజ్యాంగ వ్యవస్థ కారణంఅటువంటి రాజ్యాంగం అందించిన అంబేద్కర్ ను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకుండా అంబేద్కర్ ని ఓడించి న కాంగ్రెస్ అంటూ తీవ్ర స్వరంతో మధుకర్ జీ విరుచుకుపడ్డారుప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగ ప్రతీక కలిగిన దేశం భారతదేశంనేడు దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా కొంతమంది మాట్లాడుతున్నారుప్రతి పక్షాలు బిజెపి మత తత్వ పార్టీ అని ముద్ర వేసేలా కుట్ర చేస్తున్నారుఈ దేశంలో తెలిసీ తెలియని ఒక నాయకుడు ఎర్ర డైరీ పట్టుకుని ఇదే రాజ్యాంగం అని ప్రచారం చేస్తున్నారు అంటూ పరోక్షంగా రాహుల్ పై తనదైన శైలిలో వాగ్బాణాలు విసిరారు రాజ్యాంగం అంటే తెలియని వ్యక్తులు ఏదో మాట్లాడుతున్నారు/ కాంగ్రెస్ 66 యేళ్ల పాలించినా రాజ్యాంగం అంటే సుప్రీం కోర్టు, హైకోర్టు అని భావించారు.సామాన్య ప్రజలు రాజ్యాంగం గురించి తెలుసుకునే అవకాశం లేకుండా చేశారు2015 లో అంబేద్కర్ 125 వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవాన్ని న్యాయ దినోత్సవంగా పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆదేశించారురాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ ఇంట్లో పెట్టుకొవాలి అన్ని వర్గాల వారికోసం అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.తీరిశి రాష్ట్ర లీగి మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల వంశీ కృష్ణ ,తీరిశి రాష్ట్ర లీది మోర్చా ఉపాధ్యక్షులు యలశిల శ్రీనివాసరావు,విగిళి జిల్లా తీరిశి మాజి లీది మోర్చా ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి రాజు తదితరులు మాట్లాడారుబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ,ఏలూరు మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ, ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, ముప్పల వెంకట సుబ్బయ్య, రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దేశాలకు దిక్సూచి

## - సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత


భారత రాజ్యాంగంపై ప్రమాణం చేస్తున్న సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత ఇతర ఐఅండ్‌పీఆర్ అధికారులు,సిబ్బంది

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మన రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ, సౌభ్రాతృత్వాలకు ప్రతీకని సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత రాజ్యాంగం అమల్లో ఉండి నేటికి 75 సంవత్సరాల అయ్యిందన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణ లత సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులతో ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు మాట్లాడుతూ సర్వమానవ సమానత్వాన్ని సహేతుకంగా నిరూపించిన సమతావాది అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అనేక రాజ్యాంగాలకు మన రాజ్యాంగం దిక్సూచి గా నిలుస్తుందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల పునాదులపై రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ చారిత్రాత్మక ఘటనలో ఉద్యోగులుగా మనం ఇందులో భాగస్వామ్యం కావడం మనందరికీ గర్వకారణమన్నారు.

రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్ర అని అన్నారు. ప్రాముఖ్యత గల రాజ్యాంగ దినోత్సవాన్ని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ బి. పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం. భాస్కర నారాయణ, వెంకట్రాజ్ గౌడ్, జీవీ ప్రసాద్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీ. రమణయ్య, అధికారులు, ఆఫీసు సిబ్బంది, పాల్గొన్నారు.

### సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలన్న

# కేంద్ర నిర్ణయం సంతోషదాయకం

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు హర్షం వ్యక్తం చేసారు."ఎక్స్ వేదికగా అచ్చెన్ననాయుడు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమని వ్యాఖ్యా నించారు.. సేంద్రియ సాగులో దేశానికే ఆదర్శంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో సేంద్రియ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అవకాశాలను అందిపుచ్చుకుని సేంద్రియ వ్యవసాయం గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తాము. తద్వారా ప్రజలకు స్వచ్ఛమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించడంతో పాటు ఎగుమతులను వృద్ధి చేసేందుకు కృషి చేస్తాము.

# 'నేవా'లోకి రాష్ట్ర శాసన వ్యవస్థ

### - కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో ఒప్పందం
### - కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ సభాపతి, ఉప సభాపతి, కౌన్సిల్ చైర్మన్‌లు


నేవాలోకి ఏపీ శాసన వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు ఒప్పందం చేసుకున్న శాసనసభ స్పీకరు అచ్చెన్ననాయుడు,శాసనమండలి చైర్మన్ మోషెన్‌రాజు,డిప్యూటీ స్పీకరు రఘురామా

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:**కాగిత రహిత విధానంలో అసెంబ్లీ కార్యకలాపాలను డిజిటల్ రూపంలో నిర్వహించేందుకు వీలుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రూపొందించిన నేషనల్ ఈ విధాన్ అప్లికేషన్ (నేవా)లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి చేరాయి.ం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ శాసనమండలి చైర్మన్ మోసేన్ రాజు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఉమంగ్‌నరులా సమక్షంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి సత్యప్రకాశ్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. పార్లమెంట్‌తో పాటు దేశంలోని 31 శాసనసభలు, 6 శాసనమండళ్లను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చేందుకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నేవాను ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్లమెంట్ తరహాలోనే అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులకు కూడా ట్యాబ్‌లు అందిస్తారు. అప్లికేషన్ అమలు ప్రారంభమైతే సభా కార్యకలాపాలు అన్నీ డిజిటల్‌గా నిర్వహించడానికి వీలవుతుంది. ఈ యాప్‌లో ప్రతి సభ్యుడికీ ప్రత్యేక డ్యాష్ బోర్డు ఉంటుంది.

# న్యాయవాదులు రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోవాలి : సుంకరరాజేంద్రప్రసాద్

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్త** సామాజిక భాధ్యత కల్గిన న్యాయవాదులు,రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత్తం కావాలని బార్ కౌన్సిల్ మెంబర్,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బార్ ప్రధాన కార్యదర్శి అరిగల శివరామప్రసాద్(రాజా) అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రస్తుతం పెనుసవాళ్ళు ఎదురవుతున్నాయని, సుప్రీం కోర్టులో మహిళా న్యాయమూర్తుల,షెడ్యూల్ కులాలకు సంబంధించిన న్యాయమూర్తుల ప్రాధాన్యత నామమాత్రంగా ఉంటోందని, స్వతంత్ర భారత దేశంలో షెడ్యూల్ తెగలకు చెందిన ఒక వ్యక్తి కూడ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియామకం కాకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. రాజ్యాంగం నిర్ధేశించిన సామాజిక,న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు. నేడు దేశంలో మహిళలు,దళితులు అనేక అసమానలతలను తట్టుకుని ఈ మాత్రమైన ఎదుగుతున్నారంటే భారత రాజ్యాంగం నుండి లభించిన మద్దతు మాత్రమేననానరు. అమెరికా వంటి దేశాల్లో నల్ల జాతీయుల ప్రాధాన్యత సుప్రీం కోర్టులో లేకపోవడంపై నిరసన వ్యక్తం కాగా, అగ్ర రాజ్యం కూడ దిగి వచ్చి నల్ల జాతికి చెందిన మహిళను సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించడాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. ప్రభుత్వాలు,కార్పొరేట్ శక్తులకు ఇటీవల కాలంలో దాదాపు పన్నెండు లక్షల కోట్ల రూపాయల రుణ మాఫీ చేశారని, రైతులు తమ పంటకు జరిగిన నష్టానికి పరిహారం కోరితే వారిని తీవ్ర నిర్బంధానికి గురి చేస్తున్నారని,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. పాలకులు భారత ఉన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పులకు విరుద్ధంగా, భారత రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చివేసే కుట్రలు చేస్తున్నారని,ఆ కుట్రలో భాగంగా సుప్రీం కోర్టులో సోషలిస్ట్,సెక్యులర్ పదాలను రాజ్యాంగం నుండి తొలగించాలని దాఖలు చేసిన పిటీషన్లను త్రోసిపుచ్చడం శుభపరిణామనని చెప్పారు. సామాజిక భాధ్యత కలిగిన న్యాయవాదులు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని ఎదుర్కోడానికి సమాయత్తం కావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ సంయుక్త కార్యదర్శి కలతోటి క్రాంతికుమార్,

మహిళా కార్యదర్శి సిద్దాబత్తిని రాజ్యలక్ష్మి, లైబ్రరీ కార్యదర్శి చావ రవికుమార్,సీనియర్ న్యాయవాదులు వి.గురునాథం, నరహరిశెట్టి నర్సింహారావు, జ్ఞానాంబ,సంపర శ్రీనివాసరావు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.





### పిల్లలకు రాజ్యాంగం అర్థమయ్యేలా

# పాఠ్యాంశాల రూప కల్పన

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా శాఖలో వచ్చే ఏడాది నుంచి ప్రతి విద్యార్థికి భారత రాజ్యాంగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఏపీ మానవ వనరులు.విద్యామంత్రిత్వశాఖల మంత్రి నారాలోకేష్ అన్నారు.జపాఠ్యంశం మాదిరిగా పిల్లలకు అర్థమయ్యేలా రాజ్యాంగం గురించి ఇందులో వివరిస్తాం. రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలని సూచించారు మంత్రినారా లోకేశ్. ఏపీ సెక్రటేరియట్ లో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రులతో కలిసి పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య 26 నవంబర్ 1949 న వచ్చిందన్నారు. రాజ్యాంగ పూరకర్తలను మనం స్మరించుకోవాలి హోం సెక్రటరీ తప్ప మిగతా ఐపీఎస్ లు ఎవరూ లేరు ఈ సమావేశంలో రాజ్యాంగ ప్రతిని పిల్లలకు అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాలి పిల్లలకి పెద్దవాళ్లకి కూడా రాజ్యాంగ ప్రతిని అర్థమయ్యేలా అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉంది. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేది తేవాలన్నారు. పిల్లలే భారత భవిష్యత్తు అని పేర్కొన్నారు మంత్రి నారా లోకేశ్. ఇక ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రపంచంలో నిలబెట్టింది మన రాజ్యాంగమే సమాన పనికి వేతనం, మహిళల పట్ల ప్రత్యేకత చూస్తే తెలుస్తుంది. రాసే వారు ఎలా రాసినా అమలు చేసే వారు సరిగా ఉండాలన్నారు. మరోవైపు సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ 26 నవంబర్ 1949న రాజ్యాంగాన్ని ఆమోదించారు. 1946 లో బీఆర్ అంబేద్కర్ చైర్మన్ గా రాజ్యాంగం అని గుర్తుచేశారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ 75వ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. సమగ్ర పరిష్కారంగా పనిచేసేలా రాజ్యాంగ రచన జరగడం విశేషంగా వెల్లడించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం నడిపే విధానాలు ఇందులో ఉన్నాయన్నారు. సున్నితమైన సునిశిత అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయి అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి.వెల్లడించారు.

# రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలు : మంత్రి పయ్యావుల



**విజయవాడ.నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో సంస్కరణలను అమలు చేస్తామని ఆర్థిక శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.రాష్ట్ర స్థాయి వాణిజ్య పన్నుల శాఖ సమీక్షా సమావేశం ఆ శాఖ ముఖ్య అధినేత .ఎ బాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి పయ్యావుల, విచ్చేశారు.ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ పీయూష్ కుమార్ ।.తి.ఫీ. గారు హాజరయ్యారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి వర్యులు "రాజ్యాంగ ప్రవేశిక" సామూహిక పఠనం చేయించడంతో సమీక్షా సమావేశం ఆరంభ మయింది. సమీక్ష లో భాగంగా ముఖ్యమంత్రి గారి ఆశయాలకు ఆకాంక్ష లకు అనుగుణంగా రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి అభివృద్ధి బాటలోకి తీసుకు రావడం లో భాగంగా టార్గెట్‌ల ను ఛేదించడానికి శాఖాపరమైన మార్గదర్శకాలను నిర్దేశించారు. రాష్ట్రం లో వస్తు రవాణా రూపం లో జరుగుతున్న లీకేజీ లను అరికట్టడానికి తగిన చర్యలను తీసుకోవడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చురుకుగా వ్యవహరించాలని తద్వారా రాష్ట్రం లోని నిజాయితీ గా పన్నులు చెల్లించే వ్యాపారస్తులు నష్టపోకుండా చూడాలని సూచించారు.గౌరవ ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి వాణిజ్య పన్నుల శాఖ శాయ శక్తులా కృషి చేస్తుందని చీఫ్ కమీషనర్ గారు హామీ ఇచ్చారు. సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి జాయింట్ కమిషనర్‌లు, డిప్యూటీ కమిషర్ లు హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక స్థితి పునరుద్ధరణకు శాఖ లోని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ రాబడి లో సింహ భాగాన్ని వాణిజ్య

పన్నుల శాఖ నుండే వస్తుందని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆ శాఖ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వినూత్న విధానాలను అవలంబించి ముందుకు సాగాలని ఉద్యోగులను చైతన్య పరిచారు.

# వైద్య కళాశాలల్లో 75 మెడికల్ సీట్ల కౌన్సెలింగ్‌లో అందరికీ అవకాశమివ్వాలి: హైకోర్టు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రెండు వైద్య కళాశాలల్లో పెంచిన 75 అదనపు సీట్లను రెగ్యులర్ కౌన్సెలింగ్‌లోనే భర్తీ చేయాల్సి ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రాథమికంగా అభిప్రాయపడింది. అమలాపురంలోని కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ ఫౌండేషన్ వైద్య కళాశాల, కర్నూలులోని విశ్వభారతీ మెడికల్ కళాశాలలో పెరిగన 75 ఎంబీబీఎస్ సీట్లు, తమ దేశాలతో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో భర్తీ చేయాల్సిన ఒక్క సీటును నీట్ పరీక్షలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులందరికీ కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశమిస్తూ భర్తీ చేయడం సబబని పేర్కొంది. రెగ్యులర్ కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిశాక ఆ రెండు కళాశాలల్లో 75 సీట్లను పెంచడంతో ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తుచేసింది. ప్రతిభ ఉన్నవారిని ఆ 76 సీట్ల భర్తీలో పాల్గొనే అవకాశం ఇవ్వకపోతే తక్కువ ప్రతిభావంతులకు అవి దక్కుతాయంది. ఈ ఉత్తర్వుల కాపీని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జాతీయ వైద్య కమిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌కు పంపాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

# గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా త్వరితగతిన మరమ్మతులు

## రోడ్లు భవనాల మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి


సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త :** సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.మంగళవారం సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖాధికారులు,రాష్ట్రరోడ్లు మరియు భవనాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు.సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఆయా శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన ్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన పనులను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా తీసుకుందని, కాబట్టి యుద్ధప్రాతిపదికన పనులుపూర్తి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు.రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్లవారీగా క్షేత్రస్థాయిలో అందుతున్న రోజువారి ప్రగతి వివరాలపై మంత్రి ఆరా తీశారు.రాష్ట్రంలోని మొత్తం 45,378కిమీ మేర రాష్ట్ర మరియు జిల్లాప్రధాన రోడ్లుఉండగా,అందులో 22,299కిమీ రోడ్లు దెబ్బతిన్నాయనా ్నరు. మొత్తంగా రూ.861కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి 1991కిమీ మేర రోడ్లు మరమ ్మత్తులను ఇప్పటికే పూర్తిచేయడం జరిగిందన్నారు.సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్‌లో ఈ ప్రభుత్వం పనిచేసు ్తందని,అదే సమయంలో రోడ్ల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.రోడ్ల నాణ్యత విషయంలో ముఖ్యమంత్రి చాలా సీరియస్‌ఉన్నారని, కొని ్న ప్రత్యేక సందర్భాల్లో ఒక వారం ఆలస్యంగా పనులు పూర్తిచేసినా ఇబ్బంది లేదు కానీ,నాణ్యతలో మాత్రం అలసు రాజీపడొద్దని అధికారులకు మంత్రి సూచించారు.

గుంతలు రహిత సర్టిఫికేట్ లను క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నతాధికారులకు సమరి ్పంచాలన్నారు.అదే సమయంలో రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి సంబంధించి అప్‌డేట్స్ అందిస్తూ...ఎక్కడైనా లోపాలుంటే ఆయా ఉన్నతాధికారులు దృష్టికి తీస్కొచ్చి తక్షణమే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ విసిలో ఆర్ అండ్ బి శాఖముఖ్యకార్యదర్శి కాంతిలాల్ ్దండే ఈఎన్‌సీ నయిముల్లా,ఇతర

# సంక్రాంతి నాటికి పూర్తి1307 కి.మీ పొడవైన 18 స్టేట్ హైవేలను పిపిపి పద్ధతిలో నిర్మిస్తాం :బాబు

### - నరేగా నిధులతో గ్రామాల్లో 13 వేల కి.మీ అంతర్గత రోడ్లు నిర్మాణం..ఆర్ అండ్ బి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష..
### - పిపిపి పద్ధతిలో స్టేట్ హైవేలు నిర్మిస్తాం, రూ.861 కోట్లతో చేపట్టిన పాత్ హోల్ ఫ్రీ రోడ్ల నిర్మాణం

**విజయవాడ,నవంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.861 కోట్లతో చేపట్టిన గుంతలు లేని రోడ్లు కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సమీక్ష చేశారు. నవంబర్ 2వ తేదీన అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి ఈ పనులను ప్రారంభించారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి కావాలని సిఎం ఆదేశించారు. మొక్కుబడిగా పనులు చేస్తే సహించేది లేదని....పూర్తి నాణ్యతతో రోడ్ల మరమ్మతులు జరగాలని సీఎం సూచించారు. నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రైవేటు సంస్థల ద్వారా రోడ్ల నాణ్యతపై నివేదికలు తెప్పించాలని సూచించారు. ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలా రోడ్ల మరమ్మతులు సమగ్రంగా జరగాలని సిఎం అన్నారు. 20 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చి బాగు చేసే పనులు జరుగుతున్నాయి. సచివాలయంలో సోమవారం జరిగిన సమీక్షలో ఈ పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొత్తం 45,378 కి.మీ ఆర్ అండ్ బి రోడ్ నెట్ వర్క్ ఉండగా...అందులో 22,299 వేల కి.మీ మేర మరమ్మతులు చేయాల్సి ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.861 కోట్లతో ముమ్మరంగా మరమ్మతులు చేస్తున్నామని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 1,991 కి.మీ మేర రోడ్లపై గుంతలు పూడ్చినట్లు అధికారులు వివరించారు. మరోవైపు 1,447 కి.మీ మేర రోడ్లు రిపేర్ చేయలేని స్థితిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వీటి స్థానంలో పూర్తిగా కొత్త రోడ్లు నిర్మించాల్సి ఉందని.....వీటికి రూ.581 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలపగా...ఆ నిధులు కూడా రానున్న రోజుల్లో మంజూరు చేస్తామని సిఎం తెలిపారు. 23,521 కి.మీ లో జంగిల్ క్లియరెన్స్ చేయాల్సి ఉందని....వీటికి రూ.33 కోట్లు ఖర్చు అవుతుందని....ఈ పనులు కూడా రానున్న రోజుల్లో చేపడతాం అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 12,653 రాష్ట్ర హైవేలు ఉన్నాయని...వీటిలో 10,200 కి.మీ మేర పీపీపీ పద్దతిలో నిర్మాణం చేపట్టవచ్చని అంచనాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా పీపీపీ పద్దతిలో రోడ్ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్ల అధికారులు వివరించారు. రాష్ట్రంలో మొదటి ఫేజ్ కింద 18 రోడ్లును 1,307 కి.మీ మేర పిపిపి పద్దతిలో నిర్మించేందుకు నిర్ణయించారు. వీటికి డిపిఆర్ లు తయారు చేసి సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించాలని సీఎం అన్నారు. పిపిపి మోడల్ విధానాల ద్వారా ఈ రోడ్ల నిర్మాణం చేపట నున్నారు. ఆ విధానంలో



చిలకలపాలెం రామభద్రపురంరాయగడ, విజయనగరం పాలకొండ, కళింగపట్నంశ్రీకాకుళంపార్వతీపురం, భీమునిపట్నం నర్సీపట్నం, కాకినాడజొన్నాడ, కాకినాడరాజమహేంద్రవరం కెనాల్, ఏలూరు మేడిశెట్టివారిపాలెం, నర్సాపురంఅశ్వారావుపేట, ఏలూరుజంగారెడ్డిగూడెం, గుంటూరుపర్చూరు, గుంటూరుబాపట్ల, మంగళగిరితెనాలినారా కోడూరు, బేస్తవారిపేటఒంగోలు, రాజంపేట గూడూరు, ప్యాపిలిబనగానపల్లి, దామాజీ పల్లి తాడిపత్రి, జమ్మలమడుగు కొలిమిగుండ్ల, సోమందేపల్లిహిందూపురంతూముకుంట మధ్య మొత్తం 1,307 కి.మీ మేర పిపిపి విధానంలో రోడ్లు నిర్మించనున్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు జ్ఞాపికను అందజేస్తున్న డి.సిఎం పవన్

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పవన్ కళ్యాణ్ భేటీ

**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు ఢిల్లీలో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ఏఐఐబీ రుణంలో వెసులుబాటు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్ట్ (ఏపీఆర్ఆర్‌పీ) కోసం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) నుంచి తీసుకొన్న రుణానికి సంబంధించి ప్రాజెక్టును 31 డిసెంబర్ 2026 వరకు పొడిగింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్ట్ మార్పుల కోసం విన్నవించారు.ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 31 డిసెంబర్, 2024 వరకు ఇచ్చిన ప్రస్తుత గడువు సరిపోదు. రుణ ఒప్పందంలో పేర్కొన్న ప్రకారం రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందస్తు చెల్లింపు పద్ధతిలో కొనసాగించాలని కోరుతున్నాను.

# అమరావతికి మరో భారీ రుణం

>> నిలిచి, మళ్లీ టెండర్ దక్కించుకుంది. ఈ క్రమంలో నవ రాజధానికి రూ.3,445 కోట్లు, హైకోర్టు, శాసనసభ భవనాలకు 138 కోట్లు, సచివాలయం, హెచ్‌ఓడీ కార్యాలయాలకు సంబంధించిన ఐదు టవర్లకు కలిపి మరో 138 కోట్లు చెల్లించేలా టెండరు ఖరారు చేయనున్నారు. గతంలో సచివాలయంతో పాటు, వివిధ విభాగాధిపతుల కార్యాలయాల్ని మాత్రమే ఆ ఐదు టవర్లలో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల రాష్ట్ర స్థాయి కార్యాలయాల్నీ ఆ ఐదు టవర్లలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు టవర్ల నిర్మిత ప్రాంతం కూడా కొన్ని లక్షల చదరపు అడుగులు పెరుగుతుందని సమాచారం. హైకోర్టు, శాసనసభ, సచివాలయం భవనాల నిర్మాణానికి రెండు నెలల్లోపే టెండర్లు పిలవనున్నారు. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలన్నదే టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఈ భవనాల డిజైన్ల రూపకల్పనకు సంబంధించి నార్మన్ ఫోస్టర్ సంస్థకు స్థానిక భాగస్వాములుగా హఫీజ్ కాంట్రాక్టర్, జెనెసిస్ సంస్థలు వ్యవహరించనున్నాయి. జగన్ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నార్మన్ ఫోస్టర్ సంస్థతో కాంట్రాక్ట్‌ను అర్థంతరంగా రద్దు చేయడంతో, ఆ సంస్థ ఆర్బిట్రేషన్‌కు వెళ్లిందన్నారు. వారికి 9 కోట్లు పరిహారం చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో భూమిలేని పేదలకు నెలకు 2,500 చొప్పున పింఛను ఇచ్చే పథకాన్ని గతంలో తమ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. దాన్ని ఏటా 10 శాతం చొప్పున పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం అది నెలకు 5వేలకు చేరింది. 2019 వరకు సుమారు 21 వేల మంది పేదలకు ప్రతి నెలా పింఛను అందేది. జగన్ ప్రభుత్వం ఆరు అంచెల తనిఖీ పేరుతో సుమారు 4వేల మందికి నిర్దాక్షిణ్యంగా పింఛను రద్దుచేసింది. ఇక వారికి కూడా పెన్షన్ వస్తుందన్నారు.



గోవాలో జరుగుతున్న ఇఫి చలనచిత్రోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ నందితారాయ్ డాక్టర్‌రాఖీ గుల్జార్

# కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ భేటీ

>>ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలకు సంబంధించి అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ పవన్ కళ్యాణ్ శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు.,పలు కీలకమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రతిపాదిత అంశాలను పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి ముందు ఉంచారు.˘ఉపాధి పథకంలో కూలీల బడ్జెట్ ను పెంచడం ఎంతో ప్రయోజనకరం. రూ.2081 కోట్ల కూలీల వేతన సొమ్ములను వెంటనే విడుదల చేసినందుకు ధన్యవాదాలు. అధునాతన వాటర్ షెడ్ల నిర్మాణ పథకం కింద రాష్ట్రానికి 59 ప్రాజెక్టులను కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నాం. గిరిజనులకు ఆర్థిక శక్తి పెపొందించేలా కాఫీ తోటల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఉపాధి పనుల్లో భాగంగా పిఎమ్ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి 90 రోజులు పని దినాలు ఉంటాయి. అలాంటి వారికి అదనంగా 100 రోజుల పని దినాలు కల్పించాలనేది మా ఆలోచన. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. దీంతో పాటు ఉపాధి నిధులతో శ్మశానవాటికలు, పంచాయతీ భవనాలకు ప్రహరీల నిర్మాణం, దోబిఘాట్ లు, ఆరోగ్య సబ్ సెంటర్లు, గ్రామాల్లో తాగునీటికి అవసరమైన పనులు చేసేందుకు ఉపాధి పథకంలో అవకాశం ఇస్తే గ్రామీణులకు మరింత ఉపయోగపడుతుంది. అలాగే వాటర్ షెడ్ పథకం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా కరవు ప్రాంతాల్లో ఎంతో ఉపయోగపడే ఈ పథకానికి రాష్ట్ర వాటా నిధులను తగ్గించి 90 : 10 దామాషా ప్రకారం నిధుల కేటాయింపులు జరపాలని కోరుతున్నామన్నారు.

# పర్యాటక వర్సిటీ ఇవ్వండి

>> ఆస్వాదన, సాహసాలతో కూడిన ట్రెక్కింగ్, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రత్యక్షంగా తిలకించేలా ఏర్పాట్లు చేయవచ్చు. కోనసీమ : కేరళ తరహాలో గోదావరి బ్యాక్ వాటర్ ను ఉపయోగించుకొని ఇక్కడ పర్యటకుల్ని ఆకర్షించే ప్రాజెక్టు ఇది. కోనసీమ సంస్కృతి, సంప్రదాయం తెలుసుకొంటూ, ప్రజలతో ప్రత్యక్ష మమేకమవుతూ వారి ఆతిథ్యం స్వీకరించేలా ఏర్పాట్లు చేయనున్నారు. కేరళలో కనిపించే హౌస్ బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లు చేయనున్నారు. దీంతో పాటు కోనసీమ వాసుల ఆతిథ్యం ప్రత్యేకతగా ప్రాజెక్టును అందంగా తీర్చిదిద్దనున్నారు. శ్రీశైలం : ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యటక సెక్టార్ లో శ్రీశైలం అభివృద్ధి చేయనున్నారు. స్వామి వారి ఆలయానికి అనుసంధానంగా నల్లమల అడవుల్లో అందమైన కాటేజీలు, సఫారీ, ట్రెక్కింగ్ వంటి వాటితో పాటు ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాలను దీనిలో ఉంచనున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (పిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలని కోరారు. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరిగడం, వారి జీవనస్థితి మెరుగవుతుంది. రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యటక భవన్ కు కేంద్ర పర్యటక శాఖ ఎవోటీసీ రూ.80 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో లోక్ సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజ్యాంగమే ప్రజలకు రక్ష

>> పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును కూడా మనం జరుపుకుంటున్నాం. అన్ని మతాల వారి మత పూజలు, ప్రార్థనలు చేస్తారు. అలాగే మన రాజ్యాంగం అన్ని మతాలకు పవిత్ర గ్రంథం అని స్పష్టం చేశారు. వినూత్న భావనతో ఆలోచించడం మానేశాం. చాలా దశాబ్దాలు మనం ఆధారపడే వారుగానే ఆలోచించాం. రాజ్యాంగం రాసుకోవడం చేతనవుతుందా అని అవహేళన చేసిన రోజు నుంచీ రాజ్యాంగం రచించుకున్నాం. ప్రపంచ దేశాల రాజ్యాంగాలు చదివారు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను కూడా ఊహించి రచించారు. 299మంది విశిష్ట వ్యక్తులు ఒక సభగా ఏర్పడి రచించిన రాజ్యాంగం మనది అన్నారు సీఎం చంద్రబాబు. పదకొండు మంది ఏపీ నుంచి రాజ్యాంగ రచనా సభలో ఉండటం విశేషం అన్నారు సీఎం చంద్రబాబు ఏపీలో పుట్టి రాజ్యాంగ రచన చేసిన వారికి కూడా నివాళులర్పించారు. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన నేటికి 75 సంవత్సరాలు పూర్తయ్యిందని, ఇంతటి శుభదినం మనందరికీ ఎంతో విశిష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారత దేశ రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని దీని రచనకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సారథ్యంలోని 299 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ రచనా సంఘం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి ఒక గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిందని గుర్తు చేశారు. అమెరికా, బ్రిటన్, రష్యా, కెనడా, జపాన్ వంటి పలు దేశాల రాజ్యాంగాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన అంశాలను తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. రాజ్యాంగ రచనలో నీలం సంజీవరెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు, ఆచార్య ఎన్జీ రంగా, దుర్గాబాయ్ దేశ్ ముఖ్ వంటి 11 మంది తెలుగువారు కీలకపాత్ర పోషించారన్నారు. అంతేగాక దేశం గర్వించేలా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. ఆనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక దేశంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్ పొంగూరు నారాయణ,సవిత,నారా లోకేష్,గొట్టిపాటి రవికుమార్,డోలా వీరాంజనూయులు.బీసీ జనార్దన్‌రెడ్డి,కందుల దుర్గేష్, కొల్లు రివీంద్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కృష్ణబాబు, అనంతరాము, ముఖ్య కార్యదర్శులు ముకేష్ కుమార్ మీనా, శశి భూషణ్ కుమార్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఇతర అధికార,,అనాధికార ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దు

## మంత్రి డోలా బాలవీరాంజనేయులు



**విజయవాడ,నవంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులకు ఫీజు రీఎంబర్సుమెంటు పథకంపై వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు.ప్రతి విద్యాసంవత్సరానికి విద్యార్థులకు చెల్లిస్తున్న ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గతంలో విద్యార్థుల తల్లి ఖాతాకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులు చేసేవారని, ఇకపై కాలేజీల యాజమాన్యాల ఖాతాలకే నేరుగా జమ చేస్తామని తెలిపారు. ఈ మేరకు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం అమలుపై మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మీడియాకు తెలిపిన సమాచారంలో గత ప్రభుత్వం తల్లుల ఖాతాలో నగదు జమచేసే విధానం తీసుకొచ్చినా.. ఫీజులు చెల్లించకుండా ఎగ్గొట్టిందని ఆయన ఆరోపించారు.తొలుత తల్లి ఖాతాలో, ఆ తర్వాత తల్లి ,విద్యార్థిలకు కలిపి జాయింట్ ఖాతాలో నగదు జమ చేయడం వల్ల పలు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని చెప్పారు. ఇకపై ఈ విధానానికి స్వస్తి పలికనున్నామని, గతంలో మాదిరిగానే ఈ ఏడాది నుంచి విడతల వారీగా విద్యార్థుల ఫీజుల బకాయిలు నేరుగా కాలేజీల యాజమన్యం ఖాతాలకు మళ్లిస్తామని అన్నారు.మరోవైపు పీజీచదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స మెంట్ ఇవ్వడంపై ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అయితే గత ప్రభుత్వం మాత్రం మెస్ ఛార్జీలు, ట్యూషన్ ఫీజులను సగం కూడా చెల్లించలేదని, వారి చర్యల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వచ్చిందని ఆయనఅన్నారు. ఇకపై ఈ విధానాలన్నింటికీ స్వస్తి పలికి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు.

**దివ్యాంగుల రిజర్వేషన్‌ల అమలుపై కేంద్రం నూతన మార్గదర్శకాలు:** జారీ చేసిందని తెలిపారు.కనీసం 40 శాతం అంగవైకల్యం ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు.. ఖాళీలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు వీలుగా వీటిని రూపొందించింది. ఖాళీలను బట్టి వారికి పోస్టులను గుర్తించడం, రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఈ ప్రక్రియను మదింపు చేయడానికి కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేసిందన్నారు. ప్రత్యక్ష నియామకాల్లో దివ్యాంగులకు 4 రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయడాన్ని తీసుకువచ్చింది. బ్యాక్‌ల్యాగ్ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వస్తాయని.. ఏదైనా పోస్టు దివ్యాంగులకు సరిపోతుందని భావిస్తే.. వెంటనే ఆ పోస్టులో ఉన్న వ్యక్తి పదోన్నతి కల్పించాలని, తద్వారా అన్ని పోస్టులనూ రిజర్వ్ చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొందని మంత్రి స్పష్టం చేసారు.

## నేడు పెంగాల్ తుఫాన్ తీరం దాటే అవకాశం

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫెంగల్ తుఫాన్ బుధవారం తీరం దాటే అవకాశం ఉందని మేనేజింగ్ డైరెక్టర్ విపత్తుల నిర్వహణ సంస్థ.రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో కదులుతూ తీవ్రవాయుగుండంగా రూపాంతరం. ప్రస్తుతానికి ట్రింకోమలికి ఆగ్నేయంగా 310 కిమీ దూరంలో నాగపట్నానికి దక్షిణ-ఆగ్నేయంగా 590 కిమీ పుదుచ్చేరికి దక్షిణ ఆగ్నేయంగా 710 కి.మీ చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 800కి.మీ దూరంలో కేంద్రీకృతం. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ నవంబర్ 27న తుపానుగా మారే అవకాశం. ఆ తదుపరి 2 రోజులలో శ్రీలంక తీరు దాటి ఉత్తర -వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరంవైపు వెళ్ళేందుకు అవకాశం. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాలో నవంబర్ 26 నుండి 29 వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు. చాలాచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం .వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నవంబర్ 27 నుండి 29 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదు.

## జగన్‌కు అదానీ ముడుపుల వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు

**విజయవాడ నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి సీఎం జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు నల్లమోతు చక్రవర్తి ఫిర్యాదు చేశారు. జగన్‌కు అదానీ సంస్థ రూ.1750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీ విచారణలో తేలిందని అందులో ఆయన పేర్కొన్నారు. సెకితో అదానీ కంపెనీ ఒప్పందంపై విచారణ జరపాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 896437
2nd Prize Rs.7000/- 47497
3rd Prize Rs.3500/-
08688 10033 27494 35255 42907
58899 65547 67103 68377 87163
4th Prize Rs.200/-
0961 1244 1474 2621 3143
4117 4357 5210 8309 8589
5th Prize Rs.100/-
0313 3625 3713 4926 5097
5698 6684 6812 8612 9916
6th Prize Rs.50/-
0009 1625 3267 4558 6427 8196
0066 1645 3305 5314 6498 8275
0236 1669 3462 5315 6559 8533
0239 1727 3482 5378 6736 8739
0447 1835 3611 5498 6748 8803
0565 2254 3704 5553 6899 8861
0653 2277 3744 5568 7148 9055
0761 2424 3872 5661 7176 9056
0798 2471 3897 5680 7378 9220
0897 2639 3992 5760 7388 9239
1009 2726 4087 5966 7464 9273
1073 2773 4171 6001 7484 9303
1171 2821 4210 6027 7636 9479
1176 2849 4292 6029 7644 9885
1185 2872 4368 6257 7728 9936
1297 3027 4410 6293 7831
1563 3259 4532 6341 8111

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 981428
2nd Prize Rs.7000/- 03337
3rd Prize Rs.3500/-
03475 15435 16150 19245 22176
29255 46222 49631 84832 92123
4th Prize Rs.200/-
0352 2240 3076 3117 4581
6108 6722 7219 8084 9463
5th Prize Rs.100/-
1227 2169 2285 2873 4623
6969 7132 7966 9579 9990
6th Prize Rs.50/-
0045 1416 3630 5397 6665 8212
0070 1647 3789 5549 6732 8301
0234 2074 3987 5722 6946 8448
0377 2130 4049 5755 7031 8517
0411 2335 4113 5758 7238 8556
0438 2434 4126 5900 7501 8824
0444 2450 4277 5934 7504 8919
0538 2466 4286 5978 7610 9121
0696 2530 4494 6135 7624 9285
0717 2684 4639 6236 7791 9578
0722 2686 4784 6237 7806 9719
1011 2863 4873 6279 7867 9783
1055 2954 4909 6330 7890 9800
1150 2964 5209 6348 7999 9884
1167 3114 5265 6402 8174 9999
1293 3366 5323 6427 8195
1387 3583 5327 6457 8200

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 512184
2nd Prize Rs.7000/- 52348
3rd Prize Rs.3500/-
21638 24229 26313 27726 38479
47099 54950 83144 86798 98872
4th Prize Rs.200/-
2261 3214 4907 5310 5383
5838 6588 8431 8909 9087
5th Prize Rs.100/-
0388 1457 2046 2152 3141
3205 3721 6524 6572 9248
6th Prize Rs.50/-
0001 2497 3609 5187 6735 8620
0074 2607 3729 5369 6783 8642
0078 2656 3776 5404 6790 8659
0444 2687 3819 5471 6978 8670
0521 2725 3887 5476 6997 8842
0528 2953 3977 5571 7316 8845
0553 2957 3980 5580 7391 8945
0702 3022 4037 5581 7437 9008
0742 3068 4125 5912 7502 9146
0786 3080 4133 5939 7586 9175
0838 3124 4169 6048 7746 9406
1483 3171 4176 6080 7850 9661
1643 3223 4248 6141 7977 9705
1742 3269 4397 6266 7988 9710
1863 3311 4647 6315 8126 9791
2039 3438 4866 6516 8323
2226 3540 5032 6603 8417

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 361306
2nd Prize Rs.7000/- 59501
3rd Prize Rs.3500/-
01770 10320 28092 29126 30493
31506 41759 58063 62794 76367
4th Prize Rs.200/-
0461 2965 3460 3475 5675
6567 7374 7688 9371 9408
5th Prize Rs.100/-
0830 1026 1153 1790 3007
5022 5874 6936 7592 8209
6th Prize Rs.50/-
0099 1841 3190 5067 6924 8629
0208 1883 3191 5169 7224 8639
0340 1905 3214 5216 7235 8901
0367 1911 3376 5277 7239 9006
0394 2065 3484 5378 7260 9057
0474 2082 3819 5455 7350 9101
0506 2141 3982 5648 7364 9139
0603 2228 4069 5750 7381 9148
0627 2402 4383 5896 7394 9159
0726 2473 4474 5939 7707 9195
0994 2505 4531 5993 7783 9204
1046 2617 4564 6049 7862 9456
1120 2731 4705 6584 7961 9507
1409 2792 4880 6615 8022 9608
1572 2793 4886 6723 8405 9997
1584 3091 4991 6843 8418
1605 3180 5051 6844 8425

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 612415
2nd Prize Rs.7000/- 70472
3rd Prize Rs.3500/-
02665 03514 22555 46285 46674
58218 72180 84913 86543 91905
4th Prize Rs.200/-
0541 1089 2001 5796 6501
6870 7072 8826 9797 9934
5th Prize Rs.100/-
0015 0078 1944 2847 4914
5360 7925 8205 8933 9816
6th Prize Rs.50/-
0023 1847 3699 5576 7049 8296
0113 1849 3703 5636 7264 8346
0433 2169 3719 5688 7279 8479
0574 2209 3968 5744 7316 8535
0577 2443 4160 5799 7386 8633
0700 2533 4253 5875 7433 8893
0869 2604 4425 5970 7452 8900
1166 2994 4651 6143 7606 9303
1180 3070 4868 6169 7620 9427
1231 3145 4916 6358 7636 9577
1286 3282 4963 6359 7748 9618
1292 3310 5238 6615 7812 9622
1355 3391 5271 6677 7824 9660
1401 3413 5371 6694 7927 9809
1516 3445 5383 6771 7944 9847
1813 3455 5384 6897 7961
1816 3521 5512 7037 8190

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 645845
2nd Prize Rs.7000/- 97075
3rd Prize Rs.3500/-
09383 12017 45356 46435 65060
75451 76587 83847 96777 98946
4th Prize Rs.200/-
0438 1289 1386 1445 1978
4013 5736 6550 7073 9013
5th Prize Rs.100/-
1373 1474 2810 2897 2909
3504 5003 5302 9512 9784
6th Prize Rs.50/-
0538 2549 4022 5496 6257 7999
0614 2738 4082 5517 6526 8049
0635 2829 4290 5762 6537 8271
0803 2934 4313 5781 6552 8516
0848 3190 4347 5784 6588 8691
0951 3276 4353 5793 6601 8888
0988 3320 4565 5814 6758 9272
1026 3374 4574 5839 6762 9306
1467 3386 4867 5905 6799 9404
1959 3545 4914 5932 6957 9410
2141 3671 5028 5936 6964 9792
2242 3679 5120 5944 7142 9827
2243 3747 5145 5998 7210 9833
2262 3855 5161 6010 7342 9854
2314 3886 5298 6107 7354 9892
2363 3896 5360 6142 7706
2420 3982 5455 6244 7992

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447617
2nd Prize Rs.7000/- 25749
3rd Prize Rs.3500/-
05679 07673 21074 38109 55643
58513 63192 76989 83379 90550
4th Prize Rs.200/-
0326 2811 5373 5681 6249
6486 6781 7926 8282 9168
5th Prize Rs.100/-
1557 2605 2653 3843 3965
4575 4739 7026 8693 9355
6th Prize Rs.50/-
0032 2083 3769 5629 7491 8844
0087 2154 3978 5920 7539 8895
0088 2228 4031 5961 7799 9182
0093 2353 4425 5967 8021 9240
0169 2359 4521 6060 8187 9268
0517 2527 4548 6081 8198 9298
0574 2898 4666 6325 8253 9532
1027 2918 4773 6692 8306 9588
1117 3066 4785 6839 8340 9642
1155 3164 4922 6910 8418 9646
1408 3285 4972 6952 8429 9688
1410 3396 5174 7057 8464 9877
1683 3482 5312 7245 8536 9883
1685 3563 5393 7410 8583 9888
1732 3577 5450 7418 8646 9914
1962 3615 5497 7459 8696
2041 3710 5564 7474 8737

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 334587
2nd Prize Rs.7000/- 57820
3rd Prize Rs.3500/-
15371 18318 19960 23895 36541
37678 48664 50777 64157 80621
4th Prize Rs.200/-
0303 1063 2646 3443 4688
4791 5443 5460 7397 9698
5th Prize Rs.100/-
0960 1332 1692 4458 4537
6051 6953 7589 9200 9568
6th Prize Rs.50/-
0371 1605 2784 4642 6722 8581
0701 1619 2870 4940 6752 8614
0720 1826 2896 4981 6784 8849
0731 1921 2907 5114 6814 8921
0767 2029 3236 5131 6926 9006
0811 2123 3245 5351 6988 9071
0813 2133 3321 5546 7135 9154
1048 2145 3389 5555 7174 9346
1102 2190 3520 5613 7219 9373
1136 2242 3548 5797 7432 9515
1357 2358 3645 5901 7888 9638
1391 2404 3673 5936 8004 9672
1412 2449 3830 6009 8018 9798
1460 2532 4152 6056 8026 9808
1512 2679 4173 6304 8370 9992
1517 2714 4460 6645 8371
1572 2746 4503 6646 8482

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 189302
2nd Prize Rs.7000/- 44240
3rd Prize Rs.3500/-
15542 16043 20806 26423 48702
50106 63641 75753 82930 84927
4th Prize Rs.200/-
0884 2070 6265 6484 7191
7226 7904 7969 8388 9071
5th Prize Rs.100/-
1086 1424 3331 3982 4071
4637 5094 6065 6936 8803
6th Prize Rs.50/-
0150 2320 3798 5167 6831 8537
0263 2347 3827 5204 6854 8561
0353 2474 3863 5243 7139 8614
0542 2845 3881 5607 7142 8677
0588 2848 3971 5711 7204 8706
0704 2967 3990 5771 7232 8729
0871 2969 4222 5798 7305 8824
0924 3070 4287 5828 7382 8853
1701 3417 4292 5917 7420 8934
1777 3447 4397 6220 7552 8967
1948 3511 4407 6256 7663 9025
1954 3513 4491 6349 7700 9308
1966 3574 4509 6418 8084 9672
1992 3616 4517 6672 8219 9865
2052 3629 4671 6758 8282 9918
2153 3733 4912 6760 8499
2159 3789 5111 6774 8515

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 475483
2nd Prize Rs.7000/- 50863
3rd Prize Rs.3500/-
09407 10532 16292 30454 36433
36883 82431 88192 90617 94267
4th Prize Rs.200/-
0557 0558 0636 2052 2640
3184 6087 7588 8432 9374
5th Prize Rs.100/-
1731 1928 2297 3194 4843
5242 8012 8971 9110 9356
6th Prize Rs.50/-
0053 1261 3127 4679 6373 7912
0131 1265 3457 4789 6434 8076
0142 1272 3516 4896 6487 8139
0237 1465 3765 5148 6564 8317
0336 1706 3806 5201 6618 8371
0382 2024 3824 5303 6699 8414
0412 2040 3863 5401 6736 8891
0566 2418 3904 5402 6752 8935
0716 2421 3959 5418 6954 9372
0737 2562 4011 5475 7025 9383
0781 2727 4083 5498 7163 9399
0849 2746 4087 5673 7307 9582
0979 2781 4210 5895 7313 9666
1052 2804 4225 5939 7320 9719
1069 2853 4269 6055 7534 9924
1095 3019 4479 6315 7607
1111 3106 4541 6342 7775

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 742800
2nd Prize Rs.7000/- 86583
3rd Prize Rs.3500/-
18535 29374 29827 31658 42589
53688 64392 64709 75791 97588
4th Prize Rs.200/-
0953 1043 2419 2433 2959
3154 4215 6248 8605 8992
5th Prize Rs.100/-
1027 1346 1919 3270 4565
4958 6503 7167 7308 9250
6th Prize Rs.50/-
0143 1299 3428 4749 6446 8500
0162 1459 3515 4887 6755 8542
0213 1964 3583 4979 6793 8730
0398 1988 3622 5004 6842 8749
0511 2043 3624 5067 6885 8849
0591 2076 3769 5070 7135 8860
0599 2256 3872 5153 7148 8997
0745 2797 3926 5502 7297 9072
0773 2817 3942 5534 7376 9109
0785 2896 4115 5677 7413 9301
0791 2919 4122 5687 7513 9591
0995 2976 4134 5729 7632 9747
1018 3031 4326 5792 7777 9894
1082 3051 4469 5912 7802 9900
1138 3222 4498 6162 8038 9904
1163 3227 4562 6329 8167
1228 3273 4671 6363 8260

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 952737
2nd Prize Rs.7000/- 85342
3rd Prize Rs.3500/-
17224 28229 28363 39459 41198
41776 52298 63123 63538 74419
4th Prize Rs.200/-
1183 2632 2863 2929 4919
5792 7247 7396 7615 9790
5th Prize Rs.100/-
1728 2299 2779 3799 4222
4567 4673 5535 8321 9964
6th Prize Rs.50/-
0071 1950 3739 5734 7124 8457
0139 1998 4030 5832 7195 8551
0255 2081 4075 5981 7228 8868
0354 2098 4090 6023 7254 9039
0632 2385 4143 6165 7368 9091
0752 2542 4308 6179 7387 9134
0775 2629 4374 6268 7433 9154
1064 2674 4506 6271 7583 9204
1175 2689 4570 6295 7645 9285
1251 3020 4650 6512 7817 9333
1294 3071 5008 6607 8011 9478
1433 3086 5374 6623 8121 9490
1567 3307 5468 6696 8155 9541
1658 3313 5471 6930 8202 9680
1795 3438 5522 6977 8326 9984
1913 3595 5553 7047 8403
1938 3689 5614 7077 8405

# సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్ అరెస్టు

>> ఆసుపత్రి వైద్యనివేదిక ఇచ్చిందని,దానిలో స్పష్టంగా అన్ని అంశాలు ఉన్నాయని లూథ్రా తెలిపారు. **రఘురామ న్యాయపోరాటం:** 2021 నుంచి ఇప్పటి వరకు ఒక్క రోజు రఘురామకృష్ణమరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీం కోర్టుకుఆయన తరుపు న్యాయవాది సీయోదన్ తెలిపారు. రఘురామకృష్ణమరాజును మెజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టిన ఆయన కాళ్ళపైన గాయాలను న్యాయవాధికారికి చూపగా ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సియోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రెట్‌పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని రఘురామకృష్ణ న్యాయవాది తెలిపారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా మెజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా అంటూ విజయపాల్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయపాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమనాథ్, ప్రసన్న బి వర్లే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# స్వతంత్ర భారత్‌కు మూలస్తంభం రాజ్యాంగం

>> సాధించగలిగామని ముర్ము చెప్పారు. మహిళా రిజర్వేషన్లను ప్రస్తావించిన రాష్ట్రపతి ప్రజాస్వామ్యంలో మహిళా సాధికారత నవశకాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్రపోషించి 15మంది నారీమణుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత సభ్యులందరితో కలిసి రాజ్యాంగ పీఠికను సామూహిక పఠనం చేసారు. తొలుత రాజ్యాంగానికి సంబంధించిన రెండు పుస్తకాలు, 75వసంతాలకు గుర్తుగా స్మారక పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసారు. ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ మాట్లాడుతూ దేశం కంటే వ్యక్తిగత విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తే సాధించుకున్న స్వాతంత్ర్యం ప్రమాదంలో పడుతుందన్నారు. గందరగోళం సృష్టించడాన్ని ఒక వ్యూహంగా అమలుచేస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. నిర్మాణాత్మక చర్చలు ప్రజాస్వామ్య దేశాలయాల పవిత్రతను పెంపొందిస్తాయని అన్నారు. అంతకుముందు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రారంభోపన్యాసం చేసారు. నాడు రాజ్యాంగసభలో సభ్యులు గౌరవంగా అభిప్రాయాలు పంచుకున్నారని అదే సాంప్రదాయం మనమంతా కొనసాగించాలని బిర్లా సూచించారు.

# రాష్ట్రంలో కొత్త టెక్స్‌టైల్ పాలసీ

>> తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సిఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సిఎం దీనికి ఆమోదం తలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు. టెక్స్ టైల్ పాలసీతో పాటు లెదర్ పాలసీపైనా సీఎం సమీక్ష చేశారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సిఎం సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పోక్సో కేసు

>> బాలికను అడ్డుకుని ప్రేమించాలంటూ వేధించారని, వారిని అడ్డుకునే క్రమంలో బాలికకు గాయాలయ్యాయని ఎస్పీ తెలిపారు. ఈలోపే కొందరు బాలికపై అత్యాచారం జరిగిందని ప్రచారం చేశారన్నారు రాజకీయ పార్టీలు, మీడియా అత్యాచారం జరిగిందని దుష్ప్రచారం చేయడం సరికాదని.. డాక్టర్లు, పోలీసులు, పాప తండ్రి ఏం చెప్పకుండానే ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆమె తండ్రి కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. రాజకీయ నేతలు అత్యాచారం జరిగిందని తప్పుడు ప్రచారాలు చేస్తూ పరువు తీస్తున్నారని ఆయన అప్పుడే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారంతో తన బిడ్డ భవిష్యత్తును నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బాలిక తండ్రి ఫిర్యాదుతో తాజాగా పోలీసులు కేసు నమోదు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 27-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి పూర్తి
చిత్త పూర్తి
వర్జ్యం : 1.34-3.22
దు.11.41-12.26
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయాలు అనుకూలంగా ఉంటాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఇంటా, బయటా అనుకూలంగా ఉంటుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం:**ఆప్తుల నుండి కీలక విషయాలు తెలుసుకొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**కర్కాటకం :** ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు.

**సింహం:**ధన, వస్తు లాభాలు పొందుతారు. చర్చల్లో పురోగతి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. నూతన వస్త్ర కొనుగోలు.

**తుల :** సోదరులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

**వృశ్చికం:**పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. భూసంబంధ విషయాలలో నూతన ఒప్పందాలు చేసుకుంటాయి.


**కుంభం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన, ధనలాభం.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకమైన కాలం. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'కన్నప్ప' రిలీజ్ డేట్ వచ్చేసింది..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున కన్నప్ప మూవీ రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. కన్నప్ప రిలీజ్ అయ్యే లోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు. ఈ క్రమంలో ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయంలో కన్నప్ప రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప మూవీని 25 ఏప్రిల్, 2025న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పని చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించారు. న్యూజిలాండ్ అందాలను తెరపై ఆవిష్కరించి, కన్నప్పతో గ్రాండ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ప్లాన్‌చేశారు. ఇకపై కన్నప్ప నుంచి వచ్చే అప్డేట్‌లు ప్రేక్షకుల్లో మరింతగా అంచనాల్ని పెంచనున్నాయని చిత్ర యూనిట్ తెలిపింది. కన్నప్పచిత్రంలో ప్రభాస్, అక్షయ్‌కుమార్, మోహన్ లాల్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, బ్రహ్మానందం వంటి మహామహులు నటించిన సంగతి తెలిసిందే.



# 'ఝాన్సీ ఐపిఎస్' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధానపాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళంలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన ఝాన్సీ ఐపీఎస్ చిత్రం ఈనెల 29న తెలుగులో గ్రాండ్‌గా విడుదలకు సిద్దమైంది. తాజాగా ఝాన్సీ ఐపీఎస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత ఎ గురురాజ్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా కంటెంట్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. ఈ చిత్రంలో లక్ష్మి రాయ్ యాక్షన్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటుంది అన్నారు. చిత్ర నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, కర్తవ్యం వంటి లేడీ ఓరియెంటెడ్ పోలీస్ స్టోరీతో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాత ఏఎం రత్నం మా 'ఝాన్సీ ఐపీఎస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది అన్నారు. టీ మా ప్రెసిడెంట్ రశ్మి ఠాకూర్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా తమిళం, మలయాళంలో ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు తెలుగులోకి రామకృష్ణ గౌడ్ తీసుకొస్తున్నారు అన్నారు. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ, ఝాన్సీ ఐపీఎస్ సినిమా ట్రైలర్‌కు నేను బాగా కనెక్ట్‌అయ్యాను. ఈ నెల 29న ఈ చిత్రాన్ని థియేటర్స్‌లో మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కలిసి చూడండి అన్నారు. నిర్మాత ఏఎం రత్నం మాట్లాడుతూ, సినిమాలు ఎందరికో స్ఫూర్తినిస్తాయి. నా కర్తవ్యం మూవీ చూసి చాలామంది అమ్మాయిలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చేందుకు ఆసక్తి చూపించారు అన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ, రత్నం ఎన్నో గొప్ప సినిమాలు నిర్మించారు. అప్పట్లో మేము చేసిన మూవీస్ చూసి యూత్ ఇన్స్‌పైర్ అయ్యేవాళ్లు. ఇప్పుడు మహిళలు మరింత తగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోకి రావాల్సిన అవసరం ఉంది. ఝాన్సీ ఐపీఎస్ సినిమా ఆ స్ఫూర్తిని ప్రేక్షకుల్లో కలిగిస్తుందని ఆశిస్తున్నాను. రామకృష్ణగౌడ్‌కి ఈ సినిమా మంచి పేరు, డబ్బు తీసుకొస్తుందన్నారు.






# 29న 'ఉక్కు సత్యాగ్రహం' విడుదల

విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత, హీరో, జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, ఉక్కు సత్యాగ్రహం. ఈ సినిమాకి సంబందించిన విడుదల తేదీని మంగళవారం ప్రకటించారు. ఈ సినిమాని ఈ నెల 29న బ్రహ్మాండంగా విడుదల చేస్తున్నారు. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఈసందర్భంగా పెట్టిన ప్రెస్ మీట్‌లో దర్శకులు సత్యారెడ్డి మాట్లాడుతూ, విప్లవ కవి గద్దర్ అన్న నటించిన ఆఖరి చిత్రం ఉక్కు సత్యాగ్రహం



ఈ నెల 29న విడుదల కానుంది. తన పదవికి తృణప్రాయంగా రాజీనామా చేసిన లక్ష్మినారాయణతో పాటు ఎంతో మంది ఉద్యమకారులని దృష్టిలో ఉంచుకొని ఈ సినిమా కథానాయకుడి పాత్ర గద్దర్ తీర్చిదిద్దారు. ఈ సినిమా నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఉద్యమ చిత్రం అని అన్నారు. ఎక్స్ సీబీఐ డైరెక్టర్ వీవీ లక్ష్మినారాయణ మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం చిత్రం ద్వారా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ఏ విధంగా ప్రయివేటీకరణ చేస్తున్నారు, అక్కడి ప్రజలు ఎలా అడ్డుకుంటున్నారు అనేదిచూపించారు. కొన్ని సన్నివేశాలు చూసాను, ఈ సినిమా ఇన్స్పిరింగ్‌గా ఉంది. ఈ సినిమా చూస్తుంటే, ఈ ప్రక్రియలో మనం కూడా భాగస్వామ్యం అవ్వాలని అనిపిస్తుంది. గద్దర్ కూడా ఈ సినిమాలో నటించడం మంచి విషయం. ఆయన నన్ను లచ్చన్న ఎట్లున్నావ్ అని పలకరించేవారు. ఆయన స్వయంగా నటించిన సినిమా ఇది. ఆయన స్ఫూర్తిని ఈ సినిమాలో నింపారు. ఈ సినిమా బ్రహ్మాండమైన విజయం చవిచూస్తుందని, అందరూ సినిమాని ఆదరిస్తారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రయివేటీకరణకాకుండా ఉంటుందని కోరుకుంటూ, ఈ సినిమాలో నటించిన అందరికీ విజయం దక్కాలని ఆశిస్తున్నాను. ఈ సినిమా దర్శకులు సత్యారెడ్డికి కూడా నా అభినందనలు అని తెలిపారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ, ఉక్కు సత్యాగ్రహం సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేసేందుకు మీ ముందుకు వచ్చాను. గద్దర్ అన్న హైదరాబాద్ నుంచి విశాఖకు బయల్దేరి మళ్ళీ ఇంటికొచ్చే వాళ్ళు. ఈ సినిమా కోసం ఆయన చాలా సమయం కెటించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ చేయకూడదు అనేది ఆయన ఉద్దేశ్యం. ఎవరైతే తమ రక్తం చిందించి స్టీల్ ప్లాంట్‌ని డెవలప్ చేసారో, వాళ్ళని కోసం ఈ సినిమా చేసారు గద్దర్ గారు. ఆయన ఈ సినిమాలో నటించినట్టు లేదు, జీవించినట్టు ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటీనటులు: గద్దర్, సత్యారెడ్డి, పల్సర్‌బైక్ ఝాన్సీ, ఎమ్మెల్యే ధర్మశ్రీ, ఎం వి వి సత్యనారాయణ, ప్రసన్నకుమార్, వెన్నెల. సాంకేతిక నిపుణులు: సంగీతం: శ్రీకోటి.

# 29న 'మిస్ యు'

హీరో సిద్దార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ మిస్ యు. ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 29న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈ మేరకు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 7 మైల్స్ పర్ సెకండ్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఆషిక రంగనాథ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సిద్ధార్థ్‌తో పాటు హీరోయిన్ ఆశిక రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, నా తెలుగు ప్రేక్షకులకు నమస్కారం. మిస్ యు సినిమా నాకు చాలా ప్రేత్యేకం, డైరెక్టర్ రాజశేఖర్ వచ్చి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చాలా రోజుల తరువాత ఒక క్యూట్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. గిబ్రాన్ ఈ సినిమా కోసం ఎనిమిది సూపర్బ్ ట్యూన్స్ ఇచ్చారు. మ్యూజికల్ లవ్ స్టోరీగా మిస్ యు సినిమా నవంబర్ 29న థియేటర్స్‌లో రాబోతోంది. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. ఆడియన్స్ తప్పకుండా ఈ సినిమాను బాగా రిసీవ్ చేసుకుంటారని అనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాత శామ్యూల్ మాత్యూస్ డైరెక్టర్ రాజశేఖర్ అడిగింది ఇచ్చారు. సినిమాను మంచి ప్రొడక్షన్స్ వాల్యూస్‌తో నిర్మించారు. మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత, ఈ జనరేషన్‌లో ఉన్న యంగ్ స్టర్స్‌కు ఈ మూవీ బాగా కనెక్ట్ అవుతారు. అన్ని ఎలిమెంట్స్‌తో మిస్ యు సినిమా రాబోతోంది. ఈ సినిమా తరువాత నాకు



మరిన్ని మంచి లవ్ స్టోరీస్ రాబోతున్నాయి. మిస్ యు సినిమాను తెలుగులో నవంబర్29న రిలీజ్ చేస్తున్న ఏషియన్ సురేష్ సంస్థకు ప్రేత్యేక కృతజ్ఞతలు. త్వరలో మరిన్ని మంచి సినిమాలతో మీ ముందుకు రాబోతున్నాను అన్నారు. లవ్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దార్థ్ మునుపటిలా తనలోని రొమాంటిక్ వైబ్స్ చూపించబోతున్నాడు. అదే విధంగా ఈ చిత్ర కథ ఫీల్ గుడ్ కంటెంట్‌తో ఉండబోతోంది.

# 'మెగా స్టార్ ఫ్యాన్' మూవీ ట్రైలర్

అల్లు ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాణంలో కిరణ్ వారియర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మెగా స్టార్ ఫ్యాన్ ఈ సినిమాలో పింగ్ పాంగ్ సూర్య, డార్లింగ్ ఫేమ్ నర్సింహా కీలక పాత్రలలో నటించగా ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ ఏ.కోదండ రామిరెడ్డి చేతులు మీదుగా విడుదల చెయ్యడం జరిగింది. కోదండ రామి రెడ్డి మాట్లాడుతూ, చిరంజీవి మరియు కోదండ రామి రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన ఎన్నో సినిమాలు ఎంత విజయం సాధించాయి మన అందరికి తెలుసు. మా సినిమా కూడా ఈ నవంబర్ 29న విడుదల అవుతుంది. ప్రేక్షకులందరూ చూసి ఆదరించాలని అన్నారు. నటుడు పింగ్ పాంగ్ సూర్య మాట్లాడుతూ, ఈ సినిమాలో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. సినిమా ట్రైలర్ చాలా బాగుంది మెగా అభిమానులు ఈ సినిమాని ఆదరించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాలో నటించిన నటీనటులకు మరియు దర్శక నిర్మాతలకు ఆయన అభినందనలు తెలిపారు. చిత్ర దర్శకుడు కిరణ్ వారియర్ మాట్లాడుతూ, ఈ ట్రైలర్‌ని మెగా డైరెక్టర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాల గర్వాంగా ఉందని ఈ సినీమా కోసం చాలా కష్టపడ్డామని ఒక మెగా అభిమానిగా ఈ సినిమా తీయడం చాల గర్వపడుతున్నాను అనిఅన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకర్షిస్తుందని బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. ఈ చిత్ర నిర్మాత అల్లు శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ, మా ట్రైలర్ దర్శకుడు కోదండరామి రెడ్డి చేతుల మీదుగా విడుదల అవ్వడం చాలా ఆనందంగా ఉంది.



చాలా బాగా వచ్చింది. అందరికి నచ్చుతుంది అని బలంగా నమ్ముతున్నాను, ఈ ట్రైలర్ కోదండ రామి రెడ్డి చేతుల మీదుగా విడుదల కావడం చాల ఆనందంగా ఉంది ఈనెల 29 ప్రేక్షకులందరూ థియేటర్‌లో చూసి మమ్మల్ని ఆశీర్వాదించాలని కోరుతున్నారు అని పింగ్ పాంగ్ సూర్య అన్నారు.

# 'ఫియర్' టీజర్‌కు భారీ రెస్పాన్స్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగాఅవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఫియర్ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 14న ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో రిలీజ్ చేసిన ఫియర్ టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉంటుందనే అంచనాలు ప్రేక్షకుల్లో ఏర్పడుతున్నాయి. పలు అంతర్జాతీ ఫిలిం ఫెస్టివల్స్‌లో రికార్డ్ స్థాయిలో 70కి పైగా అవార్డులు గెల్చుకోవడం కూడా ఫియర్ మూవీపై హైప్ క్రియేట్ చేస్తోంది. నటీనటులు వేదిక, అరవింద్ కృష్ణ, జెపి (జయప్రకాష్), పవిత్ర లోకేష్, అనీష్ కురువిల్ల, సాయాజి షిండే, సత్య కృష్ణ, సాహితి దాసరి, షాని తదితరులు, టెక్నికల్ టీమ్: మ్యూజిక్: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: ఐ ఆండ్రూ లిరిక్స్: కృష్ణ కాంత్ కొరియోగ్రఫీ: విశాల్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా(సురేష్‌శ్రీనివాస్) డిజిటల్ మీడియా:హౌస్ ఫుల్, మాయాబజార్, నిర్మాత: డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి కో ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి రచన, ఎడిటింగ్, దర్శకత్వం: డిఆర్. హరిత గోగినేని.



# డిసెంబరు 25న 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో నటించిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. ఈ సినిమాకి రైటర్ మోహన్ దర్శకత్వం వహించరు. శ్రీ గణపతి సినిమాస్ పతాకంపై వెన్నపూస రమణా రెడ్డి నిర్మించారు. లాస్యా రెడ్డి సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమా యొక్క థ్రిల్లింగ్ ప్రిమైజ్‌ని సూచిస్తోంది. వెన్నెలకిషోర్ షార్ప్ డిటెక్టివ్‌గా కనిపించారు. 2018, పొలిమేర, కమిటీ కుర్రాళ్ళు, క లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని సక్సెస్ ఫుల్‌గా రిలీజ్ చేసిన ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్టైన్మెంట్స్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సీయా గౌతమ్ మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈచిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. మల్లికార్జున్ సినిమాటోగ్రఫీ, అవినాష్ గుర్లింక్ ఎడిటర్. రామ జోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రాజేష్ రామ్ బాల్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ్ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవిఎన్ కశ్యప్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రైటర్ మోహన్, బ్యానర్: శ్రీ గణపతి సినిమాస్, నిర్మాత: వెన్నపూస రమణారెడ్డి, సమర్పణ: లాస్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ సర్: రాజేష్ రామ్ బాల్, సంగీతం: సునీల్ కశ్యప్, డీవోపీ: మల్లికార్జున్ ఎన్.



# చిత్రసీమకు వివేక్, మెర్విన్ పరిచయం

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ప్రతిభావంతులను పరిచయం చేసే విషయంలో ఉస్తాద్ రామ్ పోతినేని ఎప్పుడూ ముందుంటారు. అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా అంతే. ప్రతిభ పట్టం కడుతూ కొత్తవారికి స్వాగతం పలుకుతుంది. రామ్ హీరోగా మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై మహేష్ బాబు పి దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న సినిమాతో తెలుగు పరిశ్రమకు కొత్త సంగీత దర్శకులను పరిచయం చేస్తున్నారు. ఆర్ఎపిఒ22 చిత్రానికి టాలెంటెడ్ అండ్ కోలీవుడ్ సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్స్ వివేక్ మెర్విన్ సంగీతం అందించనున్నట్లు తెలిపారు. ఈ సంచలన సంగీత ద్వయానికి రామ్ సోషల్ మీడియా ద్వారా స్వాగతం పలికారు. తెలుగుతెరపై సరికొత్త సంగీతసంచలనానికి స్వాగతం అని రామ్ ట్వీట్ చేశారు. వివేక్‌శివ, మెర్విన్ సాల్మన్ ఇద్దరూ కలిసి వివేక్ మెర్విన్ పేరుతో మ్యూజిక్ చేయడం మొదలు పెట్టారు. తమిళంలో తొలిసినిమా వడా కర్రీతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే వాళ్లిద్దరూ సంగీతం అందించిన ప్రయివేట్ మ్యూజిక్ ఆల్బమ్ సాంగ్ ఒర్మాడా.., పక్కం నీయుమ్ ఇళ్లై.., చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. ధనుష్ హీరోగా నటించిన ఖిపటాస్ఖి చిత్రానికి సంగీతం అందించారు. ఆ సినిమాలోని చిల్ బ్రో..సాంగ్, ఇంకా ప్రభుదేవా గులేబకావళిలోని గులేబా సాంగ్, కార్తీ సుల్తాన్ సినిమా లోని సాంగ్స్.. ఇలా వివేక్ మెర్విన్ సూపర్ డూపర్ హిట్ పాటలకు మ్యూజిక్ అందించారు. ఇప్పుడీ సంగీత ద్వయాన్ని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు రామ్, దర్శకుడు మహేష్ బాబు పి. తమిళ సంగీతం వినే ప్రేక్షకులకు వివేక్ మెర్విన్ పరిచయమే. రామ్ సినిమాతో వాళ్ళిద్దరూ టాలీవుడ్ ఇండస్ట్రీకి ఇంట్రడ్యూస్ అవుతుండడంతో సంగీత ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో తమ తొలి సినిమాకు వాళ్ళిద్దరూ ఎటువంటి పాటలు అందిస్తారోననే ఆసక్తి మొదలైంది. ఆర్ఎపిఒ22లో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక చేసే పనుల్లో దర్శక నిర్మాతలు బిజీగా ఉన్నారు. ఈ సినిమాకు నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, సీఈవో: చెర్రీ, సంగీతం: వివేక్ మెర్విన్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, కథ, కథనం, దర్శకత్వం: మహేష్ బాబు పి.



# ఆర్థిక చిట్కాలు ఇవ్వాలన్నదే ఉద్దేశం..



**రెండు కోట్ల రూపాయల వార్షికాదాయం! పదేళ్ల అనుభవం. అలాంటి కెరియర్ని ఎవరైనా వదిలేస్తారా? నిషా వదిలేయడమే కాదు, సంబంధం లేని కొత్త రంగంలోకి ప్రవేశించింది. యూట్యూబర్‌గా మారింది .**

ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు అది తొమ్మిదో సంవత్సరం. కొత్త సవాళ్లు ఎదురవలేదు. సాధించాలన్న లక్ష్యాలూ కనిపించలేదు. అలాంటప్పుడు ఈ ఉద్యోగమెందుకు? అనిపించిందట నిషాకి తనకేం కావాలి అన్న స్పష్టత వచ్చాక ఉద్యోగానికి రాజీనామా చేసి, 'నిషా' పేరుతో 2021లో యూట్యూబ్ ప్రకటన ప్రారంభించింది. ఈమె పుట్టింది యూకేలో. తల్లిదండ్రులది భారత్. ఈమె పుట్టకముందే వాళ్లు యూకేలో స్థిరపడ్డారు. ఫైనాన్స్, అకౌంటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో చదువు పూర్తిచేశాక పలు ప్రముఖ సంస్థల్లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్గా పనిచేసింది. బడా సంస్థలకు సాయపడటం కాదు సామాన్యులకు ఆర్థిక అంశాల్లో తోడ్పాటు ఇవ్వాలి అనుకున్నాక ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఫైనాన్స్, సెల్ఫ్ డెవలప్‌మెంట్, చిన్న వ్యాపారస్థులు గమనించాల్సిన వాటిని గురించి ఎన్నో వీడియోలు చేసింది. కానీ వెయ్యిమంది సబ్స్క్రైబర్లు రావడానికి 11 నెలలు పట్టింది. 'మిమ్మల్ని పేదవాళ్లుగానే ఉంచే అలవాట్లు', తొలి రూ.వెయ్యిని ఎలా ఇన్వెస్ట్ చేయాలి వంటి వీడియోలకు ఆదరణ వచ్చింది. దీంతో రెండు నెలల్లోనే వారి సంఖ్య లక్షకు చేరింది. అలా పెరుగుతూ 11 లక్షలకు చేరింది. గత వార్షిక సంవత్సరం ఆమె సంపాదనెంతో తెలుసా? ఏకంగా రూ.8 కోట్లు సామాన్యులకు సాయపడేలా ఆర్థిక చిట్కాలు ఇవ్వాలన్నదే నా ఉద్దేశం. సరైన సమాచారం ఇస్తే ఎవరైనా అనుసరిస్తారు. నేను చేసింది అదే! నా పరిజ్ఞానం ఇంతమందికి సాయ పడటం ఆనందంగా ఉంది. అంటోంది నిషా. ఆమె ప్రయత్నాన్ని అభినందించకుండా ఉండగలమా? ◻

# మహిళల కష్టాలు తీర్చే వ్యాపారం..

**ఉద్యోగవేటలో యువత మెట్రో నగరాలకు వలస పోతుంటే, కొద్దిమంది మాత్రం స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నారు. తిరుపతికి చెందిన టి ఉషారాణి వాళ్లలో ఒకరు. గ్రామీణ మహిళల ఆర్థిక కష్టాలను వ్యాపారంగా మారి, విజయవంతం అయ్యారామె.**

మంచి ఉద్యోగం, పెద్దమొత్తంలో జీతం.. అయినా ఏదో వెలితి. అది పోవడానికి సమాజానికి ఏదైనా చేయాలనుకున్నా. అలా ఒక స్వచ్ఛంద సంస్థలో జిల్లా ప్రోగ్రామర్‌గా చేరా. అక్కడ పనిచేస్తున్నప్పుడే. గ్రామీణ మహిళల్లో కొందరు మూడుపూటలా తిండికి నోచుకోలేకపోవడాన్ని గమనించారు. భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్నీ, పిల్లల్ని పట్టించుకోని నేపథ్యంలో వారి ఆవేదన, కష్టాల్ని కళ్లారా చూశారు. మార్గం ఉంటే వాళ్ల కుటుంబాన్ని పోషించుకునేవారు. కానీ పని దొరికేది కాదు. అలాంటి వారికి ఏదైనా చేయాలనిపించింది. అందుకు వ్యాపారవేత్తగా మారడమే సరైనదిగా భావించా. దాంతో ఉద్యోగం వదిలి మావారు రమేష్ చంద్రతో కలిసి రాజంపేట నుంచి తిరుపతికి వచ్చా.

**పర్యావరణానికి హాని కలగకూడదని..**

ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లతో పర్యావరణానికీ, తినేవారికీ హాని కలుగుతుంది. పరిష్కారంగా విస్తరాకులతో ప్లేట్లను తయారు చేయాలనుకున్నా. వీటి ధర ప్లాస్టిక్ పేపర్ ప్లేట్ల కంటే కాస్త ఎక్కువ. అమ్ముడు పోతాయో లేదోనన్న సందేహం. నిర్ణయం తీసుకున్నాక కట్టు బడాలనుకున్నా. ముడిసరకు ఎక్కడినుంచి దిగుమతి చేసుకోవాలి, పెట్టుబడి, మార్కెటింగ్.. వాటిని ఏడాదిపాటు పరిశోధించా. జార్ఖండ్, ఒడిశాల్లోని విస్తరాకు పరిశ్రమలకు వెళ్లి అవగాహన పెంచుకున్నా. ఒడిశాలో గ్రామీణ మహిళలు 'సలై' చెట్టు ఆకుల్ని తెచ్చి విస్తరాకులు కుడుతుంటారు. వాటి కొనుగోలుకు వాళ్లతో ఒప్పందం చేసుకున్నా. నా ప్రయత్నం చూసి 'ఇదంతా సాధ్యమేనా' అంటూ నిరుత్సాహపరి చేవారు కొందరు. ఆ సమయంలో మావారు అండగా నిలిచారు. రూ.20లక్షలతో 2020 ప్రారంభంలో వ్యాపారాన్ని ప్రారంభించా. ఆపై నా ప్రయాణం వడ్డించిన విస్తరి కాలేదు. కొద్దికే కరోనా రావడంతో ఏడాదిపాటు నెలల విస్తరాకులు అమ్ముడు పోలేదు. ఆ తర్వాత స్వయంగా వెళ్లి మార్కెటింగ్ చేశా. చాలామంది ముఖం మీదే చెప్పేవారు. అయినా నిరుత్సాహపడకుండా ప్రయత్నించి.. అతి కష్టంమీద కొందరిని ఒప్పించా. ఇలా ప్రతి కష్టాన్నీ ఇష్టంతో ఎదుర్కొన్నా. ఇప్పుడు మా విస్తర్లకు మంచి





డిమాండ్ ఏర్పడింది.

**ప్రముఖ ఆలయాలకూ...** ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకూ విస్తరాకులను పంపిస్తున్నా. షిర్డీ, రామేశ్వరం, శ్రీశైలం, తమిళనాడు లోని తిరువన్నామల్లి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాలకూ ప్లేట్లను, కప్పులను పంపిస్తున్నా. మా విస్తర్ల నాణ్యతను గుర్తించిన విదేశీయులు తమకూ కావాలని కోరడంతో... రెండేళ్లుగా అమెరికా, కెనడా, శ్రీలంకలకు ఎగుమతి చేస్తున్నా. ప్రస్తుతం రూ.50 లక్షల టర్నోవర్ స్థాయికి చేరుకుంది. ప్రత్యక్షంగా 25, పరోక్షంగా వందమంది గ్రామీణ మహిళలకు సాయపడుతున్నా. వ్యాపారంలో అడుగు పెట్టేవారికి ఎన్నో ఒడిదొడుకులు ఎదురవుతాయి. ధైర్యంగా, ఓపికతో అడుగులు వేస్తే విజయం సాధించవచ్చు. ◻

# ఫుడ్ పాయిజనింగ్ కాకుండా ..

**ఇటీవలే హాస్టల్ విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ అయి 40 మంది అస్వస్థతకు గుయ్యారు. . వారిలో ఒక అమ్మాయి మరణించడం జరిగింది.** ఇక బంజారా హిల్స్‌లో ఓ మహిళ విషతుల్యమైన మోమోస్, మయనైజ్ తిని మరణించింది. ఇక



మొన్నటికి మొన్న అసోంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫుడ్ పాయిజనింగ్‌తో దాదాపు 200 మంది అస్వస్థతకు గురయ్యారు హాస్టళ్లలోనూ ఇలాంటి ఘటనలు తరచుగా జరగడం లేదు.. మనం ఇంట్లో పరిశుభ్రమైన వాతావరణంలో వండిన విషతుల్యమయ్యే ప్రమాదం ఉంటుందన్న నిపుణులు వయస్సు కొన్నింటిని సరిగ్గా నిల్వ చేయకపోయినా సూక్ష్మ క్రిములు వృద్ధి చెందుతాయి. అందుకే పదార్థాన్ని నిల్వ చేసే విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకో వాల్సి వస్తోంది. అదెలాగో తెలుసుకుందాం ..

**ఎందుకు విషతుల్యమవుతుంది?** ◆.సాధారణ గృహాలలో ఉన్నప్పుడు వండిన ఆహారదార్థాలను రోజంతా గది ఉష్ణోగ్రత నిల్వ చేసినా ఏమీ కాదనుకుంటాం. కానీ అలాంటి పదార్థాలు మనకు తెలియకుండానే కలుషితమయ్యే ప్రమాదం ఉందంటోంది.

◆.వండిన ఆహార పదార్థాలు లేదా మిగిలి పోయిన పదార్థాలను రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో పెట్టాలి. అది కూడా 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే నిల్వ చేయాలి.

◆. ఆహారం వండే పాత్రలు, గరిటెలు శుభ్రంగా కడగక పోయినా అందులోని ఆహారం కలుసుకునే ప్రమాదం ఉంది.

◆.పచ్చిమాంసంపై ఉండే ఈ కొలి, ఇతర బ్యాక్టీరియా ఫుడ్ పాయిజింగ్‌కు దారితీసే ప్రమాదం ఉంది.కాబట్టి వాటిని ఇతర కాయగూరలు పండ్లతో కాకుండా విడిగా తీసుకురావడం, నిల్వ చేయడం మంచిది.



**ఈ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే!**

రుచికి బాగానే ఉన్నా.. కంటికి కనిపించని వృద్ధి చెందిన ఇలాంటి కలుషితమైన ఆహారం తినడం వల్ల వాంతులు, విరేచనాలు, డీహైడ్రేషన్.. వంటి సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఫుడ్ పాయిజనింగ్ కాకుండా ఉండేం దుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు.

◆ ఆహారం వండే ముందు, తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. బయటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

◆ వండిన ఆహార పదార్థాలు లేదా మిగిలిపోయిన పదార్థాలపై మూతలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి.

◆. వండే ముందు, తర్వాత కిచెన్ ప్లాట్‌ఫ్లాం శుభ్రం చేయడం చాలా ముఖ్యం.

◆ .పదార్థాలను పచ్చిగా తినడం కంటే ఉడికించుకొని తినడమే మంచిది. వాటిపై ఉండే అవకాశం నశించిపోతుంది.

◆. మార్కెట్ నుంచి తీసుకొచ్చిన కూరగాయలు, ఆకుకూరల్ని ముందుగా ఉప్పు/పసుపు వేసిన నీటిలో కడగడం ఉత్తమం. అలాగే క్యాలీఫ్లవర్, బ్రకలీ వంటి వాటిని వండే ముందు ఉప్పు నీటిలో కాసేపు ఉడికించడం చాలా మంచిది. ◻

# చర్మానికి కూడా ఉపవాసం ..

సాధారణంగా ఉపవాసం అంటే. కొన్ని గంటల పాటు లేదంటే రోజంతా ఏం తినకుండా పొట్టను పస్తులుంచడం. దీనివల్ల శరీరంలోని మలినాలు బయటికి వెళ్లిపోయి ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే ఇలదింటిది మన శరీరానికే కాదు.. చర్మానికీ అవ సరమంటున్నారు సౌందర్య నిపుణులు. చర్మం పునరుత్తేజితమై అందం ఇనుమడిస్తుందని చెబుతున్నారు. మరి, ఇంతకీ చర్మానికి ఉపవాసమేంటి? దీన్నెలా పాటించాలి?



**అసలేంటీ ట్రెండ్?**

చర్మానికి ఉపవాసం (స్కిన్ ఫాస్టింగ్).. వినడానికి కొత్తగా ఉన్నా.. దీనివల్ల బహుళ ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. అందులోనూ దీన్ని పాటించడం కూడా సులువంటున్నారు. మనం శరీరాన్ని ఎలాగైతే గంటల కొద్దీ పస్తులుంచుతామో.. చర్మంతో కూడా కొన్ని గంటల పాటు ఉపవాస దీక్ష చేయాలి! అంటే. ఒక నిర్ణీత సమయం పాటు చర్మానికి ఎలాంటి సౌందర్య ఉత్పత్తులను ఉపయోగించకుండా అలా ఊపిరి పీల్చుకోనివ్వడమే స్కిన్ ఫాస్టింగ్ ముఖ్యోద్దేశం. ఒక రకంగా ఇదీ స్కిన్ డీటాక్స్ లాంటిదే! ఈ బ్యూటీ ట్రెండ్ పుట్టింది జపాన్‌లోనే అయినా.. ప్రపంచమంతా నెమ్మదిగా విస్తరిస్తోంది. చర్మంలోని నూనెల్ని బ్యాలన్స్ చేసి చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా మార్చుకోవడానికే జపనీయులు ఈ పద్ధతిని పాటిస్తున్నారని అక్కడి నిపుణులు చెబుతున్నారు.

**ఈ రెండూ ముఖ్యం!** స్కిన్ ఫాస్టింగ్‌లో భాగంగా రోజుల తరబడి చర్మానికి ఎలాంటి సౌందర్య ఉత్పత్తులు ఉపయోగించకుండా ఉండొచ్చు.. లేదంటే రోజూ రాత్రి పడుకునే ముందు నైట్ క్రీమ్/మాయిశ్చరైజర్.. వంటి ఎలాంటి బ్యూటీ ప్రొడక్ట్స్‌న ఉపయోగించకుండా చర్మాన్ని అలా వదిలేయచ్చు. ఈ విధంగా పడుకునే ముందు ముఖాన్ని చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, మరునాడు ఉదయం నిద్ర లేచాక గోరువెచ్చటి నీళ్లతో మరోసారి ముఖాన్ని శుభ్రపరచుకోవడం ముఖ్యం. చర్మంలోని విషతుల్యాలు బయటికి వెళ్లిపోయి చర్మం శుభ్రపడుతుంది. అలాగే వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల్లోని రసాయనాల కారణంగా తొలగిపోయే సహజసిద్ధమైన నూనెలు కూడా నిలిచి ఉంటాయి.. చర్మం తేమగా, నవయవ్వనంగామారుతుంది.



**చర్మతత్వాన్ని పసిగట్టేయచ్చు....** రాత్రంతా చర్మానికి ఏమీ రాయకుండా ఉండి ఉదయాన్నే గోరువెచ్చటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకున్నాక.. పొడిగా తుడుచుకోవాలి. ఆపై ముఖంపై ఓ శుభ్రమైన టిష్యూ పేపర్ని ఉంచాలి. అది చర్మానికి అతుక్కోకుండా సులభంగా కింద పడిపోతే పొడిచర్మ తత్వమని, కొద్దిగా అతుక్కుంటే సాధారణ చర్మమని, అదే మరింత ముఖానికి అతుక్కు పోతే ఆయిలీ స్కిన్‌గా మారాలని నిపుణులు చెబుతున్నారు.


◆ ఈ క్రమంలో పొడి చర్మతత్వం ఉన్న వారు మాయిశ్చరైజర్ కొనసాగించడం. అదే ఆయిలీ స్కిన్ ఉన్న వారు నూనె సంబంధిత ఆహార/సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండడం మంచిది.

**ప్రయోజనాలివీ !...** వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు, సాధనాల వల్ల చర్మం పొడిబారడం, మొటిమలు రావడం. సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే స్కిన్ ఫాస్టింగ్‌లో భాగంగా వీటి పక్కన కాబట్టి చర్మానికి తాను రిపేర్ చేసుకునే సమయం తగ్గుతుంది. ఫలితంగా తిరిగి పునరుత్తేజితమవుతుంది. కాని కొన్ని గంటల పాటు/రోజుల తరబడి ఏమీ రాయకుండా ఉండడం వల్ల మీ ద్విమేంటో పసిగట్టి.. దానికి నప్పే బ్యూటీ ప్రొడక్ట్స్ పర్సనల్ సులువవుతుంది. అయితే ఈ పద్ధతి శాస్త్రీయంగా నిరూపితం కాకపోయినప్పటికీ.. చర్మానికి ఎలాంటివి వాడకుండా, సహజసిద్ధంగా ఊపిరి పీల్చుకునే అవకాశం ఇస్తున్నాం కాబట్టి.. దీనివల్ల భావాల కంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అంటున్నారు.

**ఇవి గుర్తుపెట్టుకోండి ....** •.చర్మాన్ని ఉపవాసం ఉంచే నీళ్లు ఎక్కువగా తాగడం మర్చిపోవద్దు. చర్మంలో తేమ నిలిచి మరిన్ని మంచి ఫలితాలు సొంతం చేసుకోవచ్చు. •.ఈ ఉపవాసం చేసే గదిలో వేడి ఎక్కువగా, మరీ చల్లగా ఉండకుండా చూసుకోవాలి. •వివిధ రకాల చర్మ చికిత్సలు తీసుకునే వారు ఈ ఉపవాసం చేయకపోవడమే మేలంటున్నారు. నిపుణులు.• అయితే రాత్రి పూట చర్మాన్ని ఉపవాసం ఉంచడం వల్ల సత్ఫలితాలు ఉన్నాయి.. పగటి పూట ఈ పద్ధతి వల్ల సూర్య కిరణాల వల్ల చర్మంపై ట్యాన్, కమిలిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కొందరు నిపుణులు. అందుకే ఈ ఉపవాసం మీ చర్మతత్వానికి నప్పుతుందా? లేదా? ఎన్ని రోజుల పాటు, ఏ సమయంలో కొనసాగించాలి? వంటి విషయాల గురించి నిపుణులను అడిగి తెలుసుకోవచ్చు. తద్వారా చర్మ ఆరోగ్యం దెబ్బ తినకుండా జాగ్రత్తపడచ్చు. ◻

# డైట్‌తోనే మార్పు ..

మంచి ఆహారం తీసుకున్న రోజు మనసూ ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇష్టమైన పదార్థం ఆరగించినప్పుడు తృప్తిగా ఉంటుంది. ఇలా ఏదో ఒక రోజని కాకుండా, కస్టమైజ్డ్ డైట్ ఫాలో అయితే జీవనశైలితోపాటు మానసిక ప్రవర్తనలోనూ మార్పులు ఉంటాయని న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ సర్వేలో తేలింది.



సాధారణంగా ఒక్కొక్కరికి ఒక్కో విధమైన ఆహారపు అలవాట్లు ఉంటాయి. దానికి తగ్గట్టే వారి డైట్ ఉంటుంది. సర్వేలో మితాహారం, వ్యాయామం చేసే వివిధ వయసుల వారి జీవనశైలిని పరిశీలించారు పరిశోధకులు. ముఖ్యంగా యువత మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి ఆహార నియమాలు పాటించడం, కెఫిన్ తక్కువగా తీసుకోవడంతోపాటు ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉంటున్నారని తేలింది. మహిళల విషయానికి వస్తే మానసిక ఆరోగ్యం కోసం తమ డైట్‌లో పండ్లకు ఎక్కువగా చోటిస్తున్నారని వెల్లడైంది. ఆరోగ్యంపై శ్రద్ధ వహించే యువకులు పాలు, మాంసానికి డైట్‌లో చోటిస్తున్నారట. తీసుకున్న ఆహారానికి తగ్గట్టుగా కసరత్తులు చేస్తున్నారట. అయితే, నాణ్యతలేని ఆహారం తీసుకొని పోషక లోపాలను అనుభవించే వాళ్లు అధికస్థాయిలో మానసిక క్షోభకు గురవుతున్నారని పరిశోధకులు చెబుతున్నారు. కెఫిన్ అధిక వినియోగంతో చాలామంది మానసిక ఆందోళనకు గురవుతున్నారని సర్వేలో తేలింది. ఎక్కువ మోతాదులో కెఫిన్ తీసుకోవడం వల్ల అది శరీరంలో చాలా సమయం వరకు ఉండి, నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుందట. ఇది ఒత్తిడికి దారితీస్తుందని, చివరికి ఆందోళన

# ఒత్తిడిని దూరం చేద్దాం..

**ప్రస్తుతం.. మహిళల్లో ఒత్తిడి ఎక్కు వేనంటోంది అధ్యయనాలు, దాని "రిన పద్ధమా? తగ్గించుకోవడానికి చాలా ప్రయత్నాలే చేస్తాం. కానీ, చేయకూడని కొన్ని ములు ఉన్నాయి.**

సమస్య పెద్దదైనా, చిన్నదైనా మొదటి ప్రభావం చూపించేది నిద్రమీదే అదెలా అంటే మీ సందేహం. అతిగా ఆలోచించడం వల్ల శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి తగ్గుతుందట. దీనితో కునుకు రావడమూ కష్టమే. అందుకే, కష్టం రాగానే కన్నీళ్లు పెట్టుకోవడం, నిద్రకు దూరమయ్యేలా ఆలోచిస్తూ ఉండొద్దు. ఇది



మీ ఏకాగ్రతను దెబ్బతీయడంతో పాటు ఉత్పాదకతను తగ్గిస్తుంది. ఆ వెనుకబాటు మరిన్ని ఇక్కట్లకు కారణం కావొచ్చు. బయటపడటానికి ధ్యానం, యోగా ప్రయత్నించండి. లేదా హెర్బల్ మసాజ్ థెరపీ చేయించుకోండి. మనసూ శరీరం రెండూ తేలికపడతాయి.

**ఒత్తిడిగా ఉంటుందా?**

అయితే, కొన్నాళ్లు చక్కెర, టీకాఫీలు, శీతల పానీయాలు తీసుకోవడం తగ్గించండి. లేదంటే వీటికే అలవాటుపడి అధికబరువు బారిన పడుతుంటారు. అంతేకాదు, ఆందోళన తగ్గించడానికి గుమ్మడి గింజలు, అవకాడో, చిక్కుళ్లు, అరటిపండు నాలుగేళ్లు తినండి. వీటిలోని పొటాషియం, మెగ్నీషియం ఒత్తిడిని అదుపులో ఉంచడానికి సహకరిస్తాయి. మనసులోని బాధను ఇతరులతో పంచుకుంటే మంచిదే. కానీ, వారు ప్రతికూలతను పెంచే వ్యక్తులయితే దూరంగా ఉండటమే. వారు మీ స్నేహితులే అయినా ఎప్పుడూ నిరాశ, నిస్పృహలనే నూరి పోస్తున్నా వెంటనే అడ్డుకట్ట వేయండి. బదులుగా ఓ మంచి హాస్య చిత్రం చూడటం, నచ్చిన పుస్తకం చదవడం, విశ్రాంతి తీసుకోవడం కోసం చేయండి. ఆ పనుల వల్లే ఒత్తిడి ఎదురవుతుందంటే.. ముందు వాటిని సరిగా విభజించుకుని చూడండి. ఒకేసారి ఎక్కువ పనులు చేయాలనుకోవడం వల్ల ఈ పరిస్థితి ఎదురవ్వొచ్చు. ప్రాధాన్యత పూర్తి చేయండి. అప్పటికీ సమస్య తీరలేదంటే కొన్ని పనులను తగ్గించుకోవడమో, వాయిదా వేయడమో చేయండి. కచ్చితంగా తేలికరు. ◻

# మీరా హృదయం

ఆధ్యాత్మికం

శ్రీకృష్ణుడే సఖుడు, సర్వస్వం అని భావించి, ఆయన కోసమే తపించి తరించిన మహాభక్తురాలు మీరాబాయి. ఆ కృష్ణ ప్రేమిక ప్రత్యక్షంగా, పరోక్షంగా మన సనాతన ధర్మంలోని నవవిధ భక్తి మార్గాలను అనుసరించింది. నల్లనయ్యకు అంతరంగిక భక్తురాలై, అశేష ఆస్తిక జనావళికి ఆదర్శమూర్తిగా నిలిచారు. మీరా మొదట సాధువుల ద్వారా ఆ నవనీత చోరుడి లీలల్ని శ్రవణం చేసింది. ఆయన మహాత్మ్యాన్ని అనుభూతి చెందాక తనూ ఆశువుగా గీతాలు రచించి కీర్తించింది. ప్రాపంచిక బంధాల్లో తామరాకుపై నీటిబొట్టులా ఉంటూ ఆ పరమపురుషుడి స్మరణలో కాలం గడిపింది. శ్యామసుందరుణ్ణి సాక్షాత్కరించుకున్నాక.. ఆయన పాదసేవనం, అర్చనల్లోనే తన్మయురాలవుతూ గీతాలాపనతో నిత్యం వందనాలు అర్పించింది. జీవితమంతా దామోదరుడికి దాస్యం చేసింది. ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించిన స్థితిలో ఆయనతో సఖ్యతను పెంచుకుంది. తుట్టతుదకు ఆత్మ నివేదన చేసుకొని ఆయన ఐక్యతలోనే పోయింది. అలా శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చన, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం.. అనే తొమ్మిది భక్తి తోవల్లో పుండరీకాక్షుణ్ణి ప్రసన్నం చేసుకుంది. తన హృదయాన్ని తాండవకృష్ణుడి నివాసంగా మార్చుకుంది. మురళీమోహనుడి భక్తి సామ్రాజ్యంలో మహారాణిగా వెలిగింది. అందుకే ఎందరో ఆధ్యాత్మిక సాధకులు మీరాబాయిని అపర రాధాదేవిగా ఆరాధిస్తారు.

తల్లి మాటలతో తన్మయురాలైంది. నాలుగేళ్ల వయసులో తల్లితో కలసి ఓ పెళ్లికి వెళ్లిన మీరా వధూవరులను చూసి తన వరుడెవరని అనడిగింది. తల్లి నవ్వుతూ కృష్ణుడి విగ్రహం చూపింది. అది మీరా పసి మనసులో ముద్రించుకుంది. శ్రీకృష్ణుడే తన భర్తని నమ్మింది. అలాంటి మరో సంఘటనే మీరాను ఆ మురారికి చేరువ చేసింది. ఒకరోజు ఓ సాధువు వద్దనున్న కృష్ణుని కంచు విగ్రహం చూసి ఆకర్షితురాలై అది కావాలి. రోజూ నియమంగా పూజిస్తానంటేనే ఇస్తానన్నాడు. సరేనని ప్రతిమను తీసుకొని పరవశించిపోయింది. నాటి నుంచి మాధవుని ఆ మూర్తే లోకమైంది.

హరీమైతో ప్రేమ్ దినానీ.. అని పాడుకునేది మీరా. లోకంలో ప్రతి ప్రేమకూ ఓ పరిమితి ఉంది కానీ ఆ పరమాత్మ ప్రేమకు మేర లేదనేది మీరా. భగవంతుణ్ణి అంతరంగంలో ఆసీనుణ్ణి కున్న ఆమె, మహారాణి కోసం కూడా తృణప్రాయంగా తోసిపుచ్చింది. ఎవరిని ప్రేమిస్తే.. రెవరినీ ప్రేమించాల్సిన అవసరం ఉందా, ఎవరి ప్రేమను పొందితే ఇంకెవరి ప్రేమనూ పొందాల్సిన అవసరం లేదని ఆయనే పరమాత్మ అని నిరూపించింది. ప్రాపంచిక ప్రేమ కన్నా పారలౌకిక ప్రేమలోని శ్వతత్వాన్ని లోకానికి చాటింది. ఓ గీతంలో బినా ప్రేమ్ సహీ, మిలే నందలాలా అంటూ ప్రేమతోనే ఆ గిరిధరుడు మన సొంతమవుతాడని ప్రకటించారు. మేరే నయనమే బసో వెందలా.. నా కళ్లలోనే ఉండి పోమంటూ ప్రార్థించింది. ◻

# క్యారెట్ అల్లం పచ్చడి



**కావలసిన పదార్థాలు:** నిలువుగా తరిగిన క్యారెట్, అల్లం ముక్కలు: ఒక కప్పు చొప్పున, కారం: అర కప్పు, పప్పుల నూనె: ఒక కప్పు, ఆవాలు, మెంతులు, జీలకర్ర, సోంపు: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, పసుపు: ఒక టీస్పూన్.

**తయారీ:** ముందుగా మెంతులు, జీలకర్ర, ఆవాలు, సోంపు వేయించి పొడిచేసి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో క్యారెట్, అల్లం ముక్కలు, ఉప్పు, కారం, పసుపు, నూనెతోపాటు ముందుగా సిద్ధంచేసి పెట్టుకున్న పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నాలుగు గంటలపాటు నాన బెడితే నోరూరించే క్యారెట్ అల్లం పచ్చడి సిద్ధం. గాలి చొరబడని సీసాలో నెలరోజులు నిల్వ ఉంటుంది. ◻

# చెలి చిట్కా

చలిగాలి ప్రభావంవల్ల జుత్తుకూడా పొడిగా నిస్సారంగా వుంది. వెంట్రుకలు కొసలు చిట్లుతాయి. అలావున్నప్పుడు వెంట్రుకు తీసి కొబ్బరినూనె పట్టించండి. ◻




# టి 10లో బంగ్లా టైగర్స్ గెలుపు

## 7 వికెట్ల తేడాతో ఓడిన ఢిల్లీ బుల్స్

### రెచ్చిపోయిన రాయల్ ఛాలెంజర్స్ ప్లేయర్ లివింగ్ స్టోన్

**ఢిల్లీ:** అబుదాబి టీ10 లీగ్‌లో ఢిల్లీ బుల్స్‌పై 7 వికెట్ల తేడాతో బంగ్లా టైగర్స్ విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఆటగాడు లివింగ్ స్టోన్ రెచ్చిపోవడంతో ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్ గెలుపుకు మార్గం సుగమమైంది. ఈ టోర్నీలో బంగ్లా టైగర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న లివింగ్ స్టోన్ ఢిల్లీ బుల్స్‌తో జరిగిన మ్యాచ్‌ 15 బంతుల్లో అజేయమైన హాఫ్ సెంచరీ చేశాడు. ?ఇందులో 3 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. లివింగ్ స్టోన్ ఊచకోత కారణంగా బంగ్లా టైగర్స్‌కు ఈ విజయం సాధ్యమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బుల్స్ నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. నిఖిల్ చౌదరి 16 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 47 పరుగులు చేసి ఢిల్లీ గౌరవ ప్రదమైన స్కోర్ చేయడానికి దోహదపడ్డాడు. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో ఆడమ్ లిత్ 1 పరుగు, టామ్ బాంటన్ 8 పరుగులు, టిమ్ డేవిడ్ 1 పరుగు, ఫేబియన్ అలెన్ 6 పరుగులు చేసి విఫలం కాగా, జేమ్స్ విన్స్ 27 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 17 పరుగులు, షాదాబ్ ఖాన్ 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. బంగ్లా టైగర్స్ బౌలర్లలో డేవిడ్ పేన్, జాషువ లిటిల్ తలో రెండు వికెట్లు పడగొట్టగా, రషీద్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లా టైగర్స్ లివింగ్ స్టోన్ విధ్వంసం సృష్టించడంతో 9.4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. లివింగ్ స్టోన్‌తో పాటు, ధనుష్ షనక 14 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు, హజ్రతుల్లా జజాయ్ 20 బంతుల్లో 24 పరుగులు, ఒక ఫోర్, ఒక సిక్స్‌తో రాణించారు. ఇక ఢిల్లీ బౌలర్లలో షాహిద్ అఫ్రిది, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. అబుదాబి టీ10 లీగ్ ప్రస్తుత ఎడిషన్‌లో బంగ్లా టైగర్స్‌కు ఇది తొలి విజయం. ప్రస్తుతం ఈ జట్టు పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో ఉంది. కాగా ఈ నెల 25వ తేదీతో ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి జరిగిన మెగా వేలంలో లివింగ్ స్టోన్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు 8.75 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది.

# వరల్డ్ ఛాంపియన్స్‌పై మళ్లీ ఆశలు

## ఆసిస్‌పై గెలుపుతో పాయింట్ల పట్టికలో మార్పులు

## మరో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు భారత్ అర్హత



**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ టెస్టులో భారత్ బోణీ కొట్టడంతో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా చేరికపై మళ్లీ ఆశలు రేకెత్తాయి. భారత్ జట్టు సమిష్టి ప్రదర్శనతో పెర్త్ టెస్ట్‌లో అద్భుత విజయం సాధించింది. కంగారూలను వారి సొంతగడ్డపై 295 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఆస్ట్రేలియాపై తొలి టెస్ట్‌లో ఈ భారీవిజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో టీమిండియా అర్హత సాధించడం సజీవమయిన్నట్లయింది. ఈ గెలుపుతో ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. తొలి టెస్ట్‌లో టాస్ గెలిచిన భారత్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ 150 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత క్రీడాభిమానులు తీవ్ర నిరాశ చెందారు. అయితే జస్ప్రిత్ బుమ్రా నాయకత్వంలో బౌలర్లు సత్తా చాటారు. ఆస్ట్రేలియాను 104 పరుగులకే పరిమితం చేసి టీమిండియాను మళ్లీ వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ పోటీలోకి తెచ్చారు. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భారీ భాగస్వామ్యం కారణంగా ఇతర బ్యాట్స్‌మెన్లోనూ నైతిక స్థైర్యం పెరిగింది. అలా మొత్తంగా తొలి టెస్టులో సాధించిన ఈ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ మరోసారి అగ్రస్థానానికి చేరుకుంది. భారత్‌కు ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండగా, వాటిలో మూడింటిలో గెలిస్తే ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది.. భారత్ ఇప్పటి వరకు మొత్తం 15 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. వాటిలో 9 గెలిచింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓటమి చవి చూసింది. భారత్ గెలుపు శాతం 61,11గా ఉంది.. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టుల్లో భారత్ మెరుగైన ప్రదర్శన కనబరచి ఉంటే ఇప్పటికే భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో బెర్త్ ఖరారయ్యేది. కాని అది బెడిసి కొట్టింది. ఇక ఇప్పటి వరకూ 13 టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది, ఆస్ట్రేలియా విజేత శాతం 57.69 శాతంగా ఉంది. ప్రస్తుతం ఆసిస్ జట్టు వరల్డ్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉంది. అలాగే శ్రీలంక జట్టు ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 5 మ్యాచ్‌లు గెలిచి మరో 4 మ్యాచ్‌లు ఓడింది. 55.56 విజయాల శాతంతో ఆ జట్టు 3వ స్థానంలో ఉంది. ఇక న్యూజిలాండ్ జట్టు 11 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 ఇంటిలో గెలిచి, 5 వాటిల్లో ఓడిపోయింది. దీంతో ఈ జట్టు గెలుపు శాతం 54.55గా ఉంది.. ఇక దక్షిణాఫ్రికా జట్టు 8 మ్యాచ్‌లు ఆడి 4 మ్యాచ్‌ల్లో గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడి, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఈ జట్టు విజయాల శాతం 54.17గా ఉంది. ఇక ఇంగ్లండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించాయి.

## సన్ రైజర్స్ హైదరాబాద్‌లో..

# చాకులాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసిన కావ్య

## ఐపిఎల్ టైటిల్ కోసం పక్కా ప్రణాళిక



**ఢిల్లీ:** ఐపీఎల్ మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజ్ యజమాని కావ్య మారన్ చాలా తెలివిగా వ్యవహరించింది. గతంలో మాదిరి కాకుండా పక్కా ప్లానింగ్‌తో ఆటగాళ్లను కొనుగోలు చేసి పటిష్ట జట్టుతో ఐపీఎల్ 2025లో బరిలోకి దిగే వ్యూహం అమలు చేస్తోంది. గత ఐపీఎల్ 2024లో ఫైనల్ చేరి త్రుటిలో కప్ మిస్ అయిన సన్ రైజర్స్ ఈ సారి అటువంటి పొరపాటుకు తావీయకుండా చాల జాగ్రత్త పడింది. దీంతోనే ఈసారి అంతకుమించిన జట్టును యాజమాన్యం నిర్మించుకుంది. ఇందులో భాగంగా ఐపీఎల్ 2025 మెగా వేలంలో చాకు లాంటి ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఈ వేలంలో కావ్య మారన్ దూకుడు కనబర్చింది. వేలంలో ఉత్సాహంగా ఉంటూ ప్లాన్ ప్రకారం బిడ్ వేసింది. కావాల్సిన ప్లేయర్స్ కోసం తగ్గేదేలే అనేలా వ్యవహరించింది. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీని రూ.10 కోట్లకు సొంతం చేసుకుంది. భారత్ పేస్ బౌలర్ హర్షల్ పటేల్‌ను రూ.8 కోట్లకు దక్కించుకుంది. ఈ ఇద్దరు కెప్టెన్ పాట్ కమిన్స్‌కు అండగా ఉండనున్నారు. అలానే ఉప్పల్ మైదానానికి తగ్గట్లుగా స్పిన్నర్లు ఆడమ్ జంపా, రాహుల్ చహర్‌లను కొనుగోలు చేసింది. టీమిండియా వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ను రూ.11.25 కోట్ల భారీ ధరకు కావ్య మారన్ సొంతం చేసుకుంది. ఇది మంచి మూవ్ అనే చెప్పాలి. నిమిషాల్లో అతడు మ్యాచ్ గమనాన్ని మార్చుతాడు. భారీ హిట్టింగ్ చేసే ఇషాన్ మూడో స్థానంలో ఆడనున్నాడు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు ఓపెనర్లుగా ఆడనున్నారు. హెన్రీచ్ క్లాసెన్, నితీష్ రెడ్డికి తోడు అభినవ్ మనోహర్, అథర్వ టైడ్‌లను ఎస్ఆర్‌హెచ్ తీసుకుంది. జయదేవ్ ఉనాద్కత్, కమిందు మెండీస్, జీషాన్ అన్సారీలను తక్కువకే జట్టులో చేర్చుకుంది. అన్ని విభాగాల్లో సన్‌రైజర్స్ పటిష్టంగా కనిపిస్తోంది. ఎస్ఆర్‌హెచ్ జట్టును చూసిన ఆరెంజ్ ఆర్మీ ఈసారి కప్పు పక్కా అని ధీమాగా చెబుతున్నారు.



# కేవలం 7 పరుగులకే ఆలౌట్

## ఐసిసి టి20లోనే అత్యల్ప స్కోర్‌గా రికార్డ్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్వహించే టీ20ల్లోనే అత్యల్ప స్కోర్ నమోదైంది. కేవలం 7 పరుగలకే ఆలౌట్ కావడం ఐసీసీ టీ20 హిస్టరీలో ఇదే తొలి సారి. టీ20 వరల్డ్ కప్-2026 ఆఫ్రికా సబ్ రీజియనల్ క్వాలిఫయర్ పోటీల్లో భాగంగా నైజీరియాతో జరిగిన మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్ కేవలం 7 పరుగులకే ఆలౌట్ అయింది. నైజీరియా-ఐవరీ కోస్ట్ మధ్య జరిగిన మ్యాచ్ విషయానికి వస్తే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. వికెట్ కీపర్ సెలీమ్ సలౌ 53 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సులు బాది 112 పరుగులతో విధ్వంసకర శతంతో నైజీరియా భారీ స్కోరు చేసేందుకు దోహదపడ్డాడు. నైజీరియా ఇన్నింగ్స్‌లో ఐసక్ ఒక్వే 23 బంతుల్లో 65 పరుగులతో నాటౌట్‌గా 3 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టగా, సులేమాన్ 29 బంతుల్లో 50 పరుగులు, 5 ఫోర్లుతో మెరుపు అర్థ శతకాలు బాదారు. ఐవరీ కోస్ట్ బౌలర్లలో పంబా దిమిత్రి, విల్‌ఫ్రైడ్ తలో వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దగిన ఐవరీ కోస్ట్ 7.3 ఓవర్లలో 7 పరుగులకు ఆలౌట్ అయింది.. ఫలితంగా నైజీరియా 264 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఐవరీ కోస్ట్ ఇన్నింగ్స్‌లో 6 గురు డకౌట్లు కాగా, 3 బ్యాటర్లు ఒక్కో పరుగు చేశారు. ఓపెనర్ మహ్మద్ చేసిన 4 పరుగులే ఆ జట్టుకు టాప్ స్కోర్‌గా నిలిచాయి. ఈ జట్టు ఇన్నింగ్స్‌లో ఒక్క బౌండరీ కూడా లేదు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోర్. దీనికి ముందు టీ20లో అత్యల్ప స్కోర్ రికార్డు చేసిన ఐసీల్ ఆఫ్ మ్యాచ్, మంగోలియా జట్ల పేరిట ఉండేది. ఈ రెండు జట్టు గతంలో 10 పరుగలకే ఆలౌట్ అయ్యాయి.

## ఓటమితో వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన గుకేశ్



**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాపియన్‌షిప్‌ను భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ ఓటమితో ఆరంభించాడు. సింగపూర్ వేదికగా మొదలైన ఈ మెగా ఈవెంట్ తొలి గేమ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌దే పై చేయి అయింది. గంటా 20 నిముషాల పాటు సాగిన ఈ పోరులో లిరెన్ 42 ఎత్తుల్లో గుకేశ్‌ను ఓడించాడు. నల్లపావులతో బరిలోకి దిగిన అతడి ఖాతాలో ఒక పాయింట్ దక్కింది. మొత్తం 14 గేములు ఉండే ఈ టోర్నీలో 7.5 పాయింట్లు సాధించిన ఆటగాడు ప్రంచ ఛాంపియన్‌గా నిలుస్తాడు.

# జింబాబ్వేపై పాక్ ప్రతీకారం

## 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** తొలి వన్డేలో జింబాబ్వ చేతిలో ఓటమికి పాకిస్థాన్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం బులవాయో వేదికగా జరిగిన రెండో వన్డేలో 10 వికెట్ల తేడాతో జింబాబ్వేను పాక్ చిత్తు చేసింది. 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాకిస్థాన్ ఓపెనర్లు సైమ్ అయూబ్, అబ్దుల్లా షఫీక్ ఊదిపాడేశారు. కేవలం 18.2 ఓవర్లలోనే వికెట్ నష్ట పోకుండా పాకిస్థాన్ లక్ష్యాన్ని ఛేదించింది. సైమ్ అయూబ్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 53 బంతుల్లోనే తన తొలి వన్డే సెంచరీ మార్కును అందుకున్నాడు. ఓవరాల్‌గా 62 బంతులు ఎదుర్కొన్న అయూబ్ 17 ఫోర్లు, 3 సిక్స్‌లతో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, అబ్దుల్ షఫీక్ 32 పరుగులతో నాటౌట్‌గా రాణించాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జింబాబ్వే 32.3 ఓవర్లలో కేవలం 145 పరుగులకే ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో డియాన్ మైర్‌స 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక పాక్ బౌలర్లలో స్పిన్నర్ అర్బర్ అహ్మద్ 4 వికెట్లతో సత్తా చాటగా, అఘా సల్మాన్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక ఇరు జట్ల మధ్య సిరీస్ డిసైడర్ ఇదే వేదికలో ఈ నెల 28న జరగనుంది.

# ఆర్థిక వృద్ధివైపే కేంద్రం ఫోకస్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** భవిష్యత్తులో దేశ ఆర్థిక వృద్ధి పట్ల ఆశావహంగా కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. అయితే అదే సమయం లో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందని స్పష్టం చేసింది. సరిపడా వర్షాలు, రిజర్వాయర్లలో మెరుగైన నీటి నిల్వలు, కనీస మద్దతు ధరలను (ఎంఎస్పీ) పెంచడం, ముడి సరుకుల లభ్యత ఇవన్నీ ఆర్థిక వృద్ధికి సానుకూల అంశాలు. ప్రస్తుతం కొన్ని ఆహార పదార్థాల ధరలు అధిక స్థాయిలో, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకత వల్ల రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం దిగొస్తుంది. నవంబరు నెల ప్రారంభ ధోరణులు ఆహారధరలు మోస్తరు స్థాయికి చేరుతున్నట్టు సంకేతమిస్తున్నాయి. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం దేశీయంగా ద్రవ్యోల్బణం, సరఫరా వ్యవస్థలపై కొనసాగుతుంది అని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం విడుదల చేసిన నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదిక. ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున సాగుతో ఆహార ధరలు దిగొస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేసింది. ఆర్థిక కార్యకలాపాలు వర్షాకాలంలో కొంత నిదానించాయి, తిరిగి అక్టోబర్‌లో కొన్ని సంకేతాలు వస్తున్నట్లు. గ్రామీణ, పట్టణ డిమాండ్‌తోపాటు, పీఎంఐ సూచీ, ఈ బిల్లుల జారీ గురించి సంకేతాలు ఉన్నాయి. సంఘటిత రంగంలో ఉద్యోగుల సంఖ్య విస్తరిస్తోందని, తయారీ రంగంలో చెప్పుకోతగ్గ మేర ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నట్లు ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది. అభివృద్ధి చెందిన మార్కెట్లలో డిమాండ్ తగ్గడం వల్ల దేశ ఎగుమతులు పుంజుకునే విషయంలో సవాళ్లను ఎదుర్కోవడానికి అంచనా వేసింది. మరో వైపు రంగం ఊపందుకుంటున్నట్టు. ఇక 202425 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఎఫ్డీఐలు) చెప్పుకోదగ్గ వృద్ధి కనిపించలేదు. విదేశీ మారకం నిల్వలు ఈ యేడాది ఇప్పటి వరకు 64.8 బిలియన్ డాలర్ల మేర పెరిగినట్టు, చైనా అధిక వృద్ధి నమోదైనట్టు. అంతర్జాతీయంగా వడ్డీరేట్లు, కంపెనీల ఆదాయ వృద్ధి, విలువలు, భగోళిక రాజకీయ పరిణామాలు, ట్రంప్ ప్రభుత్వం విధాన పెట్టుబడులు తదుపరి విదేశీ పెట్టుబడుల రాకను ప్రభావితం చేస్తుంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య రాజా ఉద్రిక్తతలతో ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళనకు దారితీసిందని, దీనితో భద్రత ఎక్కువ ఉండే సాదనాలైన యూఎస్ ట్రెజరీలు, బంగారానికి డిమాండ్ ఏర్పడినట్లు ఆర్థిక శాఖ నివేదిక పేర్కొంది. యూరప్, చైనాలో ఆర్థిక మందగమనం ప్రభావం అంతర్జాతీయ వృద్ధిపై కొనసాగుతుందని అంచనా వేసింది. అదే సమయంలో ఎస్ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి పని తీరును ప్రదర్శిస్తోంది.




# వొడాఫోన్ ఐడియా షేర్ల ర్యాలీ




**ముంబై, నవంబరు 26:** బిర్లాగ్రూప్ భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్న భారతీయ టెలికాం దిగ్గజ ప్రైవేటు సంస్థ వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లకు మళ్లీ మంచికాలం తిరిగి వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం ఇంట్రాడేలో దేశీయంగా పెట్టుబడిదారులు ఈ పెన్నీ స్టాక్ కొనుగోలు చేసేందుకు భారీగా ఆసక్తి చూపించటం షేర్ ధరను అమాంతం పెంచేసింది. అయితే ఇక్కడ కంపెనీ షేర్ల ధర అమాంతంగా పెరగటానికి దారితీసిన పరిస్థితులను పరిశీలిస్తే, వొడాఫోన్ ఐడియా సంస్థ ప్రస్తుతం ప్రభుత్వానికి దాదాపు రూ.24,700 కోట్ల మేర బకాయిపడి ఉన్న సంగతి తెలిసిందే. వీటికి బ్యాంక్ గ్యారెంటీ లు ఉన్నప్పటికీ తాజాపరిణామాలతో బ్యాంక్‌గ్యారెంటీ అవసరం లేకుండా వెసులుబాటు దొరికింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతదేశంలోని ప్రైవేటు టెలికాం ఆపరేటర్లుగా ఉన్న ఎయిర్‌టెల్, వొడాఫోన్‌ఐడియాలు సంయుక్తంగా రూ.30,000 కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలను కలిగి ఉన్నాయి. ఈ నిర్ణయం 2021 క్యాబినెట్ సంస్కరణలను అనుసరించి వచ్చింది. ఫైగా ఇది భవిష్యత్తులో పొందిన స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించింది. ఇదే క్రమంలో పాత స్పెక్ట్రమ్‌చెల్లింపుల విషయంలో కూడా ఈ ఉపశమనాన్ని కేంద్రం విస్తరించడం టెలికాంరంగంలో ఆర్థిక ఒత్తిడిని తగ్గింటానికి దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే రంగంలో స్థిరత్వానికి దారితీస్తుందని, కేపిటల్ అవసరాల విషయంలో ఒత్తిడిని తగ్గిస్తుందని అంటున్నారు. ఇంట్రాడేలో వొడాఫోన్ ఐడియా కంపెనీ షేర్లు ఒకానొక సమయంలో ఎన్ఎస్ఈలో 18.79 శాతం పెరుగుదలతో రూ.8.28 రేటుకు చేరుకున్నాయి. ఇదేక్రమంలో మిగిలిన టెలికాంస్టాక్స్ కూడా స్వల్పంగా లాభపడ్డాయి. కేంద్ర కేబినెట్ బ్యాంక్ గ్యారెంటీల అవసరాన్ని తొలగించటంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విఐ కంపెనీకి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి మరింతగా రుణాలు పొందటంలో దోహదపడుతుంది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంగా ఉంది. టెలికాం ఆపరేటర్లు 2022కి ముందు కొనుగోలు చేసిన స్పెక్ట్రమ్‌పై బ్యాంక్ గ్యారెంటీలను రద్దు చేస్తూ మోదీ కేబినెట్ తాజాగా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి నష్టాలతో కొట్టుమిట్టాడుతున్న వొడాఫోన్ ఐడియా వంటి టెలికాం కంపెనీకి భారీగా ఊరటను అందించే అంశంగా చెప్పు కోవచ్చు. ఇక్కడ విఐకి వచ్చే ప్రయోజనాన్ని పరిశీలిస్తే,

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, వాణిజ్యపరమైన ఉద్రిక్తతల భయాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. తాను అధికారంలోకి రాగానే మెక్సికో, కెనడా, చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్ పేర్కొనడం ఇందుకు కారణం. దీని వల్ల వాణిజ్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు ఇన్వెస్టర్లను కలవర పెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టపోయాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొంది. చివరికి సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.33గా ఉంది.



అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 2629 డాలర్ల వద్ద ట్రేడయింది.

# భారత్‌లో ఆపిల్ రికార్డు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ఐఫోన్ తయారీ దిగ్గజం యాపిల్‌కు భారత్‌పై నమ్మకం పెరుగుతోంది. భారత దేశంలో ఐఫోన్ మొబైల్ ఉత్పత్తిలో ఆపిల్ కొత్త రికార్డును సృష్టించింది. ఆపిల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో అంటే ఏప్రిల్, అక్టోబర్ 2024లో భారతదేశంలో 10బిలియన్ కంటే ఎక్కువవిలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. భారత్‌లో అసెంబ్లింగ్‌చేసే ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. మోడీ ప్రభుత్వం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కారణంగా భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 ఏడు నెలల్లో 10 బిలియన్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఆపిల్ భారతదేశంలో 14 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను ఉత్పత్తి చేసింది. వీటిలో 10 బిలియన్ల కంటే ఎక్కువ విలువైన ఐఫోన్‌లు ఎగుమతి చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి.పీఎల్ఐ పథకానికి ఈ స్మార్ట్‌ఫోన్ మరో మైలురాయి అని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపిల్‌ద్వారా 10బిలియన్ డాలర్ల ఐఫోన్ ఉత్పత్తిలో 7 బిలియన్ డాలర్లు ఎగుమతి చేసినట్లు చెప్పారు. భారతదేశం నుండి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 7నెలల్లో 10.6బిలియన్లు దాటాయి. ఆపిల్ ఎకోసిస్టమ్ నాలుగేళ్లలో 1,75,000 కొత్త ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని, ఇందులో 72 శాతానికి పైగా మహిళలు ఉన్నారని మంత్రి వైష్ణవ్ అన్నారు.



# వాణిజ్యం

## ఎస్సార్ గ్రూప్ ఫౌండర్ శశి రూయా కన్నుమూత

**ముంబై, నవంబరు 26:** ఎస్సార్ గ్రూప్ సహ వ్యవస్థాపకులు శశికాంతం రూయా(81) వృద్ధాప్య కారణాలతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల ఎస్సార్ గ్రూప్ సంతాపం తెలియజేసింది. రూయా జీవిత కాలంలో లక్షల మందికి ఉపాధికల్పించి వారి జీవితాల్లో మార్పునకు కారణమయ్యారు. ఎన్నో దాతృత్వ కార్యక్రమాలు జరిగాయి. తన వినయం, ఆప్యాయతతో అసాధారణ నాయకుడిగా ఎదిగారు అని ఎస్సార్ గ్రూప్ ప్రకటన విడుదల చేసింది. 49 రుయా 1943లో జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. తన సోదరుడు రవి రూయాతో కలిసి 1969లో ఎస్సార్‌గ్రూప్‌ను స్థాపించారు. ఈ గ్రూప్ ద్వారా వివిధ రంగాల్లో అందిస్తున్నారు. మొదట ఈ గ్రూప్ చేపట్టిన ప్రముఖ ప్రాజెక్టల్లో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ ఔటర్ బ్రేక్ వాటర్ నిర్మాణం ప్రధానమైంది. అప్పట్లో ఈప్రాజెక్ట్ విలువ రూ.2.5 కోట్లు. దీన్ని విజయవంతంగా పూర్తి చేయడంతో ఎస్సార్‌గ్రూప్‌నకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. మొదట కన్స్ట్రక్షన్, ఇంజినీరింగ్‌పై దృష్టిసారించిన ఎస్సార్‌గ్రూప్ క్రమంగా వంతెనలు, ఆనకట్టలు, పవర్ ప్లాంట్లతో సహా ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టారు. 1980 నాటికి ఇది చమురు, గ్యాస్ రిజర్వ్‌లను కొనుగోలు చేసి ఇంధన రంగంలో విస్తరించింది. 1990లో స్టీల్, టెలికమ్యూనికేషన్స్ పట్టీకి అడుగుపెట్టింది. క్రమంగా ఎస్సార్ గ్రూప్ స్టీల్ ఇండస్ట్రీ, చమురు శుద్ధి కర్మాగారాన్ని అభివృద్ధిచేసింది. అప్పట్లో రెండో దేశంలో అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌ను రూపొందించడానికి హచిసన్(హెచ్)తో భాగస్వామ్యంకుదుర్చుకుంది. తర్వాతికాలంలో టెలికాంవ్యాపారాన్ని విక్రయించింది. చమురు శుద్ధి కర్మాగారాన్ని రష్యాకు చెందిన రోస్నెఫ్ట్ ఆధ్వర్యంలో కన్సార్టియంకు



మళ్లించింది. శశి రూయా దేశీయంగా, అంతర్జాతీయంగా అనేకసంస్థల్లో కీలకపాత్ర పోషించారు. ఫెడరేషన్ ఆఫ్ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) మేనేజింగ్ కమిటీలో భాగమయ్యారు. ఇండోఎస్ జైంట్ బిజినెస్ కౌన్సిల్ చైర్మన్‌గా పనిచేశారు. ఇండియన్ నేషనల్ షిప్ ఓనర్స్ అసోసియేషన్ (ఐఎన్ఎస్ఏ)కు నాయకత్వం వహించారు.

# సురక్షా డయాగ్నొస్టిక్స్ ఐపిఒ

**ముంబై, నవంబరు 26:** కోల్‌కతా ప్రధాన కేంద్రంగా నడుస్తున్న డయాగ్నొస్టిక్ చైన్ సురక్షా డయాగ్నోస్టిక్స్ లిమిటెడ్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 29 నుంచి ప్రారంభమై డిసెంబర్ 3న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 28నే విండో తెరుచుకోనుంది. మొత్తం రూ.846కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.420రూ.441గా నిర్ణయించారు. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సెల్ పద్ధతిలో జరగనుంది. రూ.846.25 కోట్ల విలువైన 1.91కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ప్రమోటర్లు అయిన సోమ్ నాథ్ ఛటర్జీ, రీతూ మిత్తల్, సతీష్ కుమార్ వర్మతో పాటు ఇన్వెస్టర్లు ఆర్బీమెడ్ ఆసియా 2 మారిషస్ లిమిటెడ్, మున్నా లాల్ కేజీవాల్, సంతోష్ కుమార్ కేజీవాల్ తమ వాటాలను విక్రయించారు. తాజా షేర్లు జారీ చేయడం లేదు. అంటే నిధులు మొత్తం వాటాదారులకే వెళ్లనున్నాయి. ప్యాథాలజీ, రేడియాల టెజిస్టింగ్, మెడికల్ కన్సల్టేషన్ సేవలు అందించే సురక్షా డయాగ్నోస్టిక్స్ సంస్థ పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 8 వాటికెట్ టెలోరేటరీలు194 కస్టమర్ టచ్‌పాయింటు 48 డయాగ్నొస్టిక్ సెంటరు కలిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో 5.98 మిలియన్ టెస్టులు నిర్వహించింది. ఐపిఒలో భాగంగా 50శాతం షేర్లను క్యూఐబిలకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 10శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. డిసెంబరు 6న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కానుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.